# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 102 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 14 - ఏప్రిల్ - 2025


## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




- 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్
- ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది.

హైదరాబాద్, ఏప్రిల్ 13: అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధివిధానాలను వివరించే జీవోను రేపు జారీ చేస్తామని తెలిపారు. సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్-మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పేరుతో పేదల్ని మోసం చేస్తున్నారు

**దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వాన్నంగా మారిందని,**

- పేదలకు సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలే ఇస్తున్నారని ఆగ్రహించారు.
- జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితిలో లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.
- దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వాన్నంగా మారింది.
- తెలంగాణలో ఎంత స్పీడ్‌గా ఆ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్‌గా ఓడిపోయిందని ఎద్దేవా చేశారు.




సిద్దిపేట జిల్లా: సన్నబియ్యం పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. పేదలకు సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలే ఇస్తున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలకు ఏ విధంగా నూకలు లేని సన్నబియ్యం ఇచ్చామో, అదే విధంగా కాంగ్రెస్ హామీ మేరకు అర్హులందరికీ స్వచ్ఛమైన బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో మాజీ మంత్రి సమావేశం అయ్యారు. ఈనెల 27న వరంగల్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ప్రజలు విసిగిపోయారు..!

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.." మిగతా..2లో

## మెదక్ జిల్లా నుంచి టార్గెట్ లక్ష మంది.. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై హరీష్ రావు




- ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందిని లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాట్లు చేపడుతున్నామని
- ఎంత స్పీడుగా కాంగ్రెస్ గెలిచిందో అంతే స్పీడుగా అవుట్ అయిందని

గజ్వేల్, ఏప్రిల్ 13: ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బీఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందిని లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాట్లు చేపడుతున్నామని అందుకు భిన్నంగా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని రాష్ట్ర మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2001 నుండి 2014 వరకు హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్, కరీంనగర్, సిద్దిపేట ప్రాంతాల్లో అనేక సభలను నిర్వహించుకున్నాం.




# విశాఖలో హీట్ ఎక్కిస్తున్న జనసేన చీలికలు.. జీవీఎంసీ రాజకీయాలు

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో, జనసేన క్యాంప్ రాజకీయాలకు దూరంగా ఉన్నామని, పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఆదేశాలను శిరసా వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు, తమ రాజకీయ వ్యూహాలను మార్చకుండా, క్యాంప్ రాజకీయాలకు దూరంగా ఉన్నామని ప్రకటించారు. వైసీపీ నుంచి జనసేనలో చేరిన కొంతమంది కార్పొరేటర్లు మాత్రం క్యాంప్ రాజకీయాలకు చేరుకుంటున్నారు. ఇది పార్టీలో విభజనలకు దారితీస్తోంది. పార్టీ హైకమాండ్ నిర్ణయాలను ఎవరూ ధిక్కరించకూడదని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, నలుగురు జనసేన కార్పొరేటర్లు ఇప్పటికే మలేషియాకు వెళ్లారు, మిగిలిన నాలుగు కార్పొరేటర్లు కూడా త్వరలోనే వెళ్లనున్నారు. ఈ ప్రయాణాలు, పార్టీకి సంబంధించిన వ్యూహాలను మరింత బలపరచడానికి, సంబంధాలను పెంచడానికి ఉపయోగపడతాయని భావిస్తున్నారు. జనసేనలో జరుగుతున్న ఈ రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్తుకు కీలకమైనవని చెప్పవచ్చు. పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, రాజకీయ వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు, తమ బాధ్యతలను అర్థం చేసుకుని, పార్టీకి మేలు చేసే దిశగా కృషి చేయాలని పార్టీ వర్గాలు కోరుతున్నాయి. ఈ రాజకీయ పరిణామాలు, విశాఖలో జనసేన పార్టీకి కొత్త మార్గాలను చూపించగలవా? లేదా ఇది మరింత విభజనలకు దారితీస్తుందా లేదా అనేది చూడాలి మరి.

# భూమనపై చట్టపరమైన చర్యలు – హోం మంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

అసత్య ప్రచారాలతో టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. టీటీడీ గోశాలలో 260 మంది సిబ్బంది గోసంరక్షణ చేస్తున్నారని గుర్తుచేశారు. 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కరుణాకరరెడ్డి టీటీడీ ఖజానాను దారిమళ్లించి కమిషన్లు కొట్టేశారని మంత్రి అనిత విమర్శించారు. తిరుమల కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొండలుగా మార్చేందుకు కుట్రలు చేసింది భూమననే అన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం : వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. అధికారం పోయేసరికి భూమన, ఆ పార్టీ నేతలు టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతపై పదే పదే వైఎస్సార్‌సీపీ చేసే విష ప్రచారాన్ని హిందువులు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో టీటీడీ చైర్మన్?గా పనిచేసిన భూమన కరుణాకర్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. పవిత్రమైన తిరుమలలో అన్యమత ప్రచారం భూమన హయాంలోనే జరిగిందని గుర్తుచేశారు. టీటీడీలో గోవుల మరణాలంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం భూమన చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ అయ్యాక తిరుమలలో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దేవుడు చూస్తూ ఊరుకోడు : తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం మానుకోవాలని టీటీడీ పాలకమండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ హితవు పలికారు. టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్‌రెడ్డి చెప్పడం సరికాదన్నారు. కర్నూలు గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్లెల రాజశేఖర్ టీటీడీ గోశాలలో గత నాలుగు నెలల్లో వయసు మీరిన 25 ఆవులు మాత్రమే చనిపోయాయని స్పష్టం చేశారు. తిరుపతి గురించి తప్పుడు ప్రచారం చేస్తే దేవుడు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జీవో జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది. షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం లక్ష్యం. ఇందులో 59 ఎస్సీ ఉప కులాలను పరస్పర వెనుకబాటుతనం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన 15 వర్గాలు ఉన్నాయి. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ వర్గాలకు చెందిన వారు 3.288 శాతం ఉన్నారు. వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించారు. మధ్యస్తంగా ప్రయోజనాలను పొందే 18 వర్గాలను గ్రూప్ 2లో చేర్చారు. మొత్తం ఎస్సీ జనాభాలో వీరు 62.74 శాతం ఉండగా.. 9 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. సాపేక్షంగా మెరుగైన 26 వర్గాలకు గ్రూప్ 3లో చేర్చారు. వీరు ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉండగా.. 5 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు. కాగా, ఎస్సీ వర్గంలో క్రిమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్ కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబడిందని ఆయన హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

# ఏపీలో ఠారెత్తిస్తోన్న ఎండలు నేడు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరినట్టు వెల్లడించింది. గడచిన 24 గంటల్లో పల్నాడు జిల్లా రావిపాడులో 43.7ళీ%జ%, ప్రకాశం జిల్లా దరిమడుగులో బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43, తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.8ళీ%జ%, తూర్పుగోదావరి జిల్లా చిన్నాయిగూడెంలో 42.6ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైంది. ప్రకాశంలో 22 చోట్ల, బాపట్లలో 18, పల్నాడు 17, నెల్లూరు 13, ఎన్టీఆర్ 8, ఏలూరు 7, గుంటూరు 7, తిరుపతి 7, కృష్ణా జిల్లాల్లో 6 ప్రాంతాల్లో, తదితర జిల్లాల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 119 ప్రాంతాల్లో 41ళీ%జ% కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డ్ అయినట్లు ఏపీఎస్?డీఎంఏవెల్లడించింది. నేడు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, 67 మండలాల్లో వడగాలుల సూచన ఉన్నట్లు పేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాలు, విజయనగరం 11, పార్వతీపురం మన్యం 10, ఏలూరు జిల్లాలో భీమడోలు, ఎన్టీఆర్ జిల్లాలో జి.కొండూరు మండలాల్లో(30) తీవ్ర వడగాలులు, అలాగే 67 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. సోమవారం 12 మండలాల్లో తీవ్ర, 19 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఉష్ణోగ్రతలు ఇలా: అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కడప జిల్లాలోని అట్లూరులో అత్యధికంగా 41.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఆ తర్వాత ప్రకాశం జిల్లాలోని గుంటుపల్లిలో 41.2 డిగ్రీలు, నంద్యాల జిల్లా దొర్నిపాడు, పల్నాడు జిల్లా రావిపాడు 40.9ళీ%జ%, నెల్లూరు జిల్లా అయ్యపరెడ్డిపాలెంలో 40.7ళీ%జ%, ఏలూరు జిల్లా కామవరపుకోట, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.6ళీ%జ%, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా మరో 25 ప్రాంతాల్లోనూ 40ళీ%జ% పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వెల్లడించింది.

# మార్క్ శంకర్‌తో హైదరాబాద్ చేరుకున్న పవన్ కల్యాణ్?

మార్క్ శంకర్ కోలుకోవడంతో కుటుంబంతో కలిసి హైదరాబాద్ వచ్చిన పవన్

చిన్నకుమారుడి ఆరోగ్య పరిస్థితిపై 'ఎక్స్' వేదికగా పవన్ కల్యాణ్ పోస్ట్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, కుమారుడు మార్క్ శంకర్‌తో సింగపూర్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ నెల 8వ తేదీన మార్క్ శంకర్‌కు సింగపూర్?లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలికి, చేతులకు గాయాలయ్యాయి. అక్కడ కేకే మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రిలో మార్క్ శంకర్‌కు వైద్యం అందించారు. సింగపూర్?లోని రివర్ వ్యాలీ ప్రాంతంలోని టమాటో కుకింగ్ పాఠశాలలో అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే.

మార్క్ శంకర్?కు ఊపరితిత్తుల్లోకి దట్టమైన పొగ చేరడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?తో ఫోన్‌లో మాట్లాడి జరిగిన ఘటన గురించి తెలుసుకోవడంతో పాటు సింగపూర్‌లోని భారత హై కమిషనర్‌తో మాట్లాడారు. భారత హై కమిషనర్ కార్యాలయం నేరుగా మార్క్ శంకర్ వైద్య సేవలను పర్యవేక్షించింది. సింగపూర్ ఆసుపత్రిలో 5 రోజుల పాటు వైద్య సేవలు పొందిన తరువాత నిన్న అర్ధరాత్రి సింగపూర్ నుంచి పవన్ కల్యాణ్?, తన కుమారుడు మార్క్ శంకర్, సతీమణి అన్నా లెజినోవాతో పాటు హైదరాబాద్ చేరుకున్నారు.

మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉంది: ఇవాళ అన్నా లెజినోవా శ్రీనివాసుడికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుపతి వెళ్లనున్నారు. సోమవారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని తన కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదం నుంచి బయటపడినందుకు స్వామి వారికి మొక్కులు తీర్చుకోనున్నారు. చిన్నకుమారుడు మార్క్? శంకర్ ఆరోగ్య పరిస్థితిపై పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నాడని పవన్ కల్యాణ్ చెప్పారు.

# ఏపీ ప్రజలకు గుడ్? న్యూస్! - "నెరవేరనున్న పేదల సొంతింటి కల"

మొదటి పేజి తరువాయి

"రోజూ 15సిగరెట్లు, 6 పెగ్గులు ఎంత ప్రమాదమో వారికీ అంతే ప్రమాదం!" – హెచ్చరిస్తున్న పరిశోధనలు

### ఐదు లక్షల ఇళ్లకు అనుమతులు

గృహ సముదాయాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి, గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సీఎం గతంలోనే ఆదేశించారు. 'పేదలకు మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సదుద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇతర దేశాల్లోనూ పలు నమూనాలు పరిశీలించి 2014-19 మధ్య టిడ్కో ఇళ్లను ప్రారంభించింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 గృహాలు మంజూరు చేయగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. 4,54,706 ఇళ్లకు టెండర్లు పిలిచి, 300, 365, 430 చ.అడుగుల విస్తీర్ణం చొప్పున విభజించి, 3,13,832 ఇళ్ల పనుల్ని ప్రారంభించింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం తన వాటాగా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు అందించగా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ.90 వేల చొప్పున ఖర్చు చేశారు. మొత్తం రూ.38 వేల కోట్లతో 7,01,481 గృహాల్ని పూర్తిచేసేలా అప్పట్లో ప్రణాళిక రూపొందించగా ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారిపోయి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీ చేపట్టిన ఇళ్లను



గాలికొదిలేసిన నూతన ప్రభుత్వం పూర్తయిన ఇళ్లకు మాత్రం పార్టీ రంగులు వేసింది. దాదాపు 2.16 లక్షల గృహాలు మినహా మిగతావన్నీ రద్దు చేసి పేదల సొంతింటి కలపై నీళ్లు చల్లింది.

### కమిషనర్లకు ఆదేశాలు

తాజాగా కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయమై ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంకర్ల నోటీసుల నేపథ్యంలో లబ్ధిదారుల ఆవేదనను గుర్తించిన ప్రభుత్వం వెంటనే నిధుల విడుదలకు ఆదేశించింది. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపది కన చర్యలు చేపడుతున్నారు.


### లబ్ధిదారుల పేరిట రుణాలు - ఇతరాలకు మళ్లింపు

జగన్ ప్రభుత్వం చేపట్టిన 2.16 లక్షల గృహాల్లో 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 77 వేల గృహాల్ని దాదాపు పూర్తిచేశామని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో 64 వేల ఇళ్లు 50 - 75శాతం మేర పూర్తికాగా, ఇంకో 49 వేల గృహాలు 25 - 50శాతం వరకు, 1.20 లక్షల ఇళ్లు 25శాతం లోపు నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో నిర్మాణాలన్నీ పూర్తయ్యే అవకాశం ఉన్నా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. నిర్మాణాలు పునఃప్రారంభించాలంటే రూ.7,517 కోట్లు అవసరమని, పైగా జగన్ ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రుణాలు తీసుకొని ఇతర అవసరాలకు మళ్లించిందని పేర్కొన్నారు. రుణ మారిటోరియం గడువు పూర్తి కావడంతో బ్యాంకులు వాయిదాలు చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నాయని, పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏలుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించడంతో పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏ కాకుండా రూ.102 కోట్ల విడుదలకు అంగీకరించారని వెల్లడించారు.

# మంగళగిరిలో జోరుగా అభివృద్ధి,

మొదటి పేజి తరువాయి

అమరావతి : భారతదేశంలోనే మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో అత్యాధునిక వసతులతో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి మంత్రి నారా లోకేశ్ మరో మంత్రి కందుల దుర్గేష్?తో కలిసి భూమి పూజ చేశారు. ఆస్పత్రి నిర్మాణ నమూనాలను మంత్రులు పరిశీలించారు. గత ఎన్నికల సమయంలో మంగళగిరి వాసులకు అత్యాధునిక ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చానని దానిని నెరవేర్చబోతున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. అన్ని రంగాలలో మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేంతవరకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అప్పుడు తాత – ఇప్పుడు మనవడు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంగళగిరి ప్రజలకు చిరకాల స్వప్నమైన 100 పడకల ఆస్పత్రికి మంత్రి లోకేశ్ నేడు భూమి పూజ చేశారు. అత్యాధునిక వసతులతో ఆస్పత్రిని కేవలం ఏడాది కాలంలోనే పూర్తిచేయనున్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం ఇదే నెలలో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మంగళగిరిలో 30 పడకల ఆస్పత్రికి భూమి పూజ చేశారు. మళ్లీ 40 ఏళ్ల తర్వాత ఆయన మనవడు లోకేశ్ 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం మంగళగిరి టిడ్కో నివాసాల వద్ద దివిస్ లేబరేటరీ ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి పథకాన్ని లోకేశ్ ప్రారంభించారు. ఇళ్ల పట్టాల రూపంలో వెయ్యి కోట్ల ఆస్తి పంపిణీ: మరోవైపు మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో చేపట్టిన 'మన ఇల్లు – మన లోకేశ్' తొలిదశ కార్యక్రమం నేటితో పూర్తవుతుంది. దాదాపు 3 వేల మంది పేదలకు




శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ తొలిదశ కార్యక్రమాన్ని నేటితో పూర్తి చేయనున్నారు. ఇవాళ మొత్తంగా 832 మంది లబ్దిదారులు నారా లోకేశ్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టాలు అందుకోనున్నారు. నేటితో మొత్తం 3000 మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయనున్నారు. లబ్దిదారులకు లోకేశ్ తన సొంత ఖర్చులతో బట్టలు, పసుపు కుంకుమ పెట్టి, భోజనాలు ఏర్పాటు చేసి ఉచితంగా పట్టాలు అందచేస్తున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు చూసేలా వెయ్యి కోట్ల ఆస్తిని ఇళ్ల పట్టాల రూపంలో పేదలకు పంపిణీ చేశామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి ప్రజలు తనకిచ్చిన మెజారిటీతో విమర్శకులకు సౌండ్ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఎప్పుడూ మంగళగిరేనా రాష్ట్రం మొత్తం తిరగాలని చంద్రబాబు సూచించారని వెల్లడించారు.

మంగళగిరిలో తన పరువు కాపాడి గౌరవం పెంచిన వారికే తన తొలి ప్రాధాన్యమని నాన్నకు చెప్పానన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్?, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, నారాయణలతో గొడవపడి మరీ మంగళగిరిలో పనులు చేయిస్తున్నానంటే అది ప్రజలు తనకిచ్చిన మెజారిటీనే కారణమని చెప్పారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా మంగళగిరికి అద్భుత అవకాశాలు ఉన్నాయని వివరించారు. దశాబ్దాల కల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయటాన్ని పవిత్రమైన రోజుగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణ నిర్ణయం మంగళగిరి నుంచి ప్రారంభం కానుందని చెప్పారు. అనగానిపై లోకేశ్ ప్రశంసలు: రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఓ భోళా శంకరుడని, మంగళగిరిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి అనగాని చిత్తశుద్ధితో కృషి చేశారని కొనియాడారు. మంత్రి నారాయణ సౌజన్యంతో జూన్ నుంచి మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ సౌకర్యానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. చంద్రబాబు, లోకేశ్ పోటీపడుతున్నారు: పేదలకు ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీ మంగళగిరిలో ప్రారంభమైన ఈ ప్రక్రియ రాష్ట్రమంతటా అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. తనను గెలిపించిన ప్రజలకు చిత్తశుద్ధితో పనిచేయాలనే తపనకు లోకేశ్ నిదర్శనమన్నారు. జీవో వచ్చిన తర్వాత కూడా బెత్తం పట్టుకున్న మాస్టర్ మాదిరి వెంటపడి మరీ కార్యక్రమం నిర్వహణకు శ్రీకారం చుట్టారని చెప్పారు. కుప్పం వర్సెస్ మంగళగిరి అన్నట్లుగా చంద్రబాబు, లోకేశ్ తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం పోటీ పడుతున్నారని ప్రశంసించారు.

# మెదక్ జిల్లా నుంచి టార్గెట్ లక్ష మంది.. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై హరీష్ రావు

మొదటి పేజి తరువాయి

కానీ ఈ సభ ఎంతో ప్రతిష్టాత్మకమైందని అందుకు ప్రతి కార్యకర్త సమయానికి ప్రాంగణానికి చేరుకొని కేసీఆర్ స్పీచ్ విని జై తెలంగాణ అన్న తర్వాతనే అక్కడి నుండి ఇంటికి చేరుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగిన ఉద్యమకారులమని అదే క్రమశిక్షణతో సభకు చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో విద్యార్థి, యువత, కుల సంఘాల వారిని కలిసి రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేసిన ప్రతీ అంశంపై చర్చ పెట్టాలన్నారు. ఎంత స్పీడుగా కాంగ్రెస్ గెలిచిందో అంతే స్పీడుగా అవుట్ అయిందని ఎప్పుడు ఎలక్షన్లు పెట్టినా మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### కుదవ పెడదామన్నా పైసా పుట్టని పరిస్థితి..

రేవంత్ రెడ్డి రాకతో మార్కెట్‌లో రూపాయి దొరుకుతలేదని అన్ని వర్గాల వ్యాపారాలకు దెబ్బపడిందని ఎవరిని కదిలించినా పరేషాన్‌లో ఉన్నారన్నారు. కొడుకో, కూతురుకో పెళ్లి చేద్దామంటే ఉన్న ఇల్లు కుదవ పెడదామన్నా ఎక్కడ పైసా పుట్టని పరిస్థితి ఉందన్నారు. ప్రజలు రేవంత్ పాలనపై విసిగిపోయారని గజ్వేల్‌లో 20 వేల మందికి ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. చిన్నకోడూర్ మండలంలో 5100 మందికి రుణమాఫీ అయితే 7300 మందికి రుణమాఫీ కాలేదన్నారు. గ్రామాల్లో



కేసీఆర్ హయాంలో ప్రతీ కులానికి కమ్యూనిటీ హాల్‌లో నిర్మాణం చేపట్టామని అందరినీ కలిసి సభకు తీసుకురావాలన్నారు. జూన్, జూలైలో స్థానిక సంస్థలకు ఎన్నికలు రాబోతాయని ఈ సభకు వచ్చిన వారు కేసీఆర్ ప్రసంగం వింటే అంతే ఉత్సాహంతో పని చేస్తారన్నారు. నియోజకవర్గం నుండి 15 వేల మంది టార్గెట్ అయితే అంతకుమించి సభకు ప్రజలను తరలించాలన్నారు. మహిళలను ఇబ్బంది పెట్టొద్దని వచ్చే కొద్ది మంది కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

### భవిష్యత్ గజ్వేల్‌దే..

ఏమి కోల్పోయామో ప్రజలకు అర్థమైందని ఎవరూ దిగులు పడద్దని భవిష్యత్ గజ్వేల్‌దే అన్నారు. స్థానిక ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లో మనమే గెలుస్తామని బీజేపీకి ఒక్క సీటు వచ్చే పరిస్థితి లేదన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ హయాంలో ఇల్లు, దుకాణాలు కిరాయికి దొరికేవి కావని ఇప్పుడు ఎటు చూసినా ఇండ్లు దుకాణాలకు టూ లెట్ బోర్డులు కనిపిస్తున్నాయని అన్ని వర్గాల ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విసిగిపోయారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్ సర్కార్ అబద్దాలతో కాలం గడుపుతుందన్నారు. అన్ని వర్గాల పిల్లలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం వరంగల్ సభకు సంబంధించిన కరపత్రాలను హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి, రవీందర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు దేవి రవీందర్, శేఖర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యాదగిరి మండలాల పార్టీ అధ్యక్షులు బెండ మధు కరుణాకర్ రెడ్డి, నవాజ్ మీరా, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పేరుతో పేదల్ని మోసం చేస్తున్నారు: ఎమ్మెల్యే హరీశ్ రావు..

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా మారింది. జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితిలో ఆ పార్టీ లేదు. తెలంగాణలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్?గా ఓడిపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడానికి, కుదవపెట్టడానికి వీలులేకుండా పోయింది. రేవంత్ పాలనపై ప్రజలు విసిగిపోయారు. వ్యాపారాలు నడవడం పేదని వ్యాపారులు వాపోతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇళ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నారు. దేవుడిపై ఒట్టు పెట్టి ఆయన్నే మోసం చేసిన వ్యక్తి రేవంత్.

### భూముల తనఖా నిజం కాదా..?

రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసగించింది. ఓ మండలంలో 5,100 మందికి రుణమాఫీ అయితే మరో 7,300 మందికి కాలేదు. కేసీఆర్ ప్రభుత్వంలో కరోనా కాలంలోనూ రైతు బంధు ఇచ్చారు. కానీ, రూ.14వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా రుణ మాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్. రైతులు చెట్లు నరికితే కేసులు పెట్టినప్పుడు మరి 400 ఎకరాల్లో చెట్లు నరికిన రేవంత్ రెడ్డిపై పెట్టరా?. కంచె గచ్చిబౌలి భూములు 400 ఎకరాలను కుదవపెట్టి ముఖ్యమంత్రి రూ.10 వేల కోట్లు అప్పులు తెచ్చారు. రూ.170 కోట్ల లంచం ఇచ్చి మరీ అప్పులు తెచ్చారు. ప్రశ్నిస్తే భూములు తనఖా పెట్టలేదని బుకాయిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టా. త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయి. నాటి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లిస్తే.. నేటి ప్రభుత్వం వారిని ఇబ్బందులు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరు.

### ఎంతో ప్రత్యేకం..



ఈనెల 27 వరంగల్ సభను విజయవంతం చేయాలి. ఎన్నికల వేళ తప్ప పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ పెద్ద మీటింగ్?లు పెట్టలేదు. ప్రస్తుతం నిర్వహించే వరంగల్ సభ ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈ సమావేశానికి ప్రతి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి లక్ష మంది హాజరు కావాలి. నాయకులు సమావేశానికి కార్లలో రాకుండా కార్యకర్తలతో బస్సుల్లోనే రావాలి. సభకు వచ్చిన కార్యకర్తలను ఇంటి వరకూ సురక్షితంగా చేర్చే బాధ్యత వారిదే. మహిళా కార్యకర్తలు, నాయకురాళ్లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందే. ఈ సభ ఎంతో ప్రత్యేకమని" చెప్పారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# మెరుపు వచనకారుడు

ఒక కవిని ఎలా పరిచయం చేయాలి? ఒక కథ మీద ఎలా కామెంట్ చేయాలి? ఒక సినిమాని ఎలా సమీక్షించాలి? సాహిత్యంలోనో, సంగీతంలోనో, వ్యాపారం లోనో ప్రసిద్ధుడయిన ఒకరి గురించి చెప్పడం ఎలా? ఇందులో విశేషం ఏమీ లేదు. ఏళ్ల తరబడి సమీక్షలు, వ్యాఖ్యానాలు, వ్యాసాలూ చూస్తూనే వున్నాం. అవి ఎక్కువగా ఒక మూసలో వుంటాయి. పాత సంప్రదాయాన్ని పట్టుకు వేలాడుతుంటాయి. కొన్ని అకడెమిక్‌గా, కొన్ని పడికట్టు పదాలతో, మరికొన్ని మొక్కుబడిగా వుంటాయి. ఆ ని విజయవంతంగా బ్రేక్ చేసినవాడు తాడి ప్రకాష్. జర్నలిస్టుగా అనుభవం, సాహిత్యాభిలాష, ఆధునికమైన చూపు %-% సంప్రదాయాన్ని బద్దలు చేయగల శక్తిని ప్రకాష్‌కి యిచ్చాయి. తెలుగులో బాగా రాయగలిగేవాళ్లు చాలామంది వున్నారు. సమర్థవంతంగా రాయగలిగేవాళ్లూ అనేకమంది వున్నారు. కానీ తాడి ప్రకాష్‌లా ఒక బ్రేక్ త్రూ సాధించినవాళ్లు అతికొద్దిమంది. ప్రకాష్ వాక్యాలు చాలా తేలిగ్గా రాసినట్టు పైకి కనిపించినా, ఆ నిర్మాణం సౌమ్యంగా, హుందాగా సాగుతూనే, చటుక్కున దూకుడుగా ఒక మాట అనడం వెనక ఒక కచ్చితమైన వ్యూహం వుంటుంది. పాజిటివ్‌గా రాసినా, నెగెటివ్‌గా రాసినా, కొన్నిచోట్ల కొంత 'అతి'గా అనిపించినా, ఆయన నిజాయితీ అక్షరాల్లో మెరుస్తూనే వుంటుంది. "పొగడ పూల పరిమళమే వగరు జ్ఞాపకాల నవ్వు" అంటూ విమల కవిత్వం గురించిన ప్రకాష్ సమీక్ష విలువైనది. శ్రీశ్రీ అంతిమయాత్రపై ప్రకాష్ ఆర్టికల్ ఎప్పటికీ మరిచిపోలేం. ఐస్ బ్లాక్ మీద అచేతనంగా వున్న మహాకవి గురించి రాస్తూ, "హిమాలయాన్ని తలకింద దిండుగా పెట్టుకుని నిద్రపోతున్న అగ్నిపర్వతంలా వున్నాడు శ్రీశ్రీ" అన్నాడు ప్రకాష్. మహాకవి అంతిమ వీడ్కోలు ఆర్టికల్‌కి ప్రకాష్ పెట్టిన హెడ్డింగ్: 'శ్రీశ్రీకి అశ్రుదీపాల అల్విదా'. 'మాండలికంలో మొగలాయి' నామిని అన్నా, 'సట్లెజ్ కెరటాలు పిలిచాయా బంగోరే!' అన్నా, 'ఒక బెల్జియం అద్దం' రాంభట్ల కృష్ణమూర్తి అన్నా అది ప్రకాష్ మార్క్ రచన. కమ్యూనిస్టు భావజాలం వున్నవాడే అయినా, "కమ్యూనిస్టు పార్టీలకు భవనాలు మాత్రమే మిగిలి, జనాలు దూరం అవుతున్న కాలం ఇది" అని రాస్తాడు. నండూరి రామ్మోహన్ రావు, ఎ.బి.కె. ప్రసాద్, కె.ఎన్.వై పతంజలి లాంటి గొప్పవాళ్లతో కలిసి పనిచేసిన అనుభవాలు రాసినా, తనని తాను ప్రాజెక్ట్ చేసుకోడు. గోరటి వెంకన్న గురించి రాస్తూ, "హృదయాన్ని పాటతో నింపేవాడి గ్లాసు మాత్రం నింపగల నిమిత్తమాత్రుణ్ణి నేను" అంటాడు. ప్రొఫెసర్ సాయిబాబా గురించి రాస్తూ, "చదువూసంధ్యా లేని చవట సన్నాసులు రాజ్యమేలుతున్నపుడు, జ్ఞానకాంతులీనే ఒక యూనివర్సిటీ ప్రొఫెసర్ జైల్లో వుండటమే న్యాయం కదా" అంటాడు. జర్నలిజం, కవిత్వం, సాహిత్యం, సంగీతం, సినిమా, రాజకీయాలు, చరిత్ర.. దేని గురించి అయినా హృదయాన్ని హత్తుకునేలా చివరి వాక్యం దాకా చదివించేలా రాయగలగడం సామాన్య విషయం కాదు. సున్నితమైన, కవితాత్మకమైన ప్రకాష్ వచనం చదువుకోవడం ఒక మంచి అనుభవం. అందులోని వ్యంగ్యమూ, ఎకసెక్కమూ గిలిగింతలు పెడతాయి. 'ఉదాత్తమైన అక్రమ ప్రేమ' అనే శీర్షికతో జాతీయ, అంతర్జాతీయ సినిమాల గురించి ఒక సిరీస్ రాశాడు. భూమిక, పరోమా, ఆస్తా, సమ్మర్ ఆఫ్ 42, శోభ%-% బాలూ మహేంద్ర ఎఫైర్ గురించిన వ్యాసాలు చదివి తీరవలసినవి. పెళ్లయిన స్త్రీ మరొకతనితో ప్రేమలో పడడం అనేది వీటి థీమ్. ఇందులో భాగంగానే నటి ఇంగ్రిడ్ బెర్గ్‌మన్ భర్త, గ్రేట్ ఇటాలియన్ డైరెక్టర్ రోబర్టో రోసాలిని, బెంగాలీ బ్యూటీ సోనాలి ప్రేమకథ తెలుగులో మొదటిసారి రాసింది ప్రకాష్ మాత్రమే. అలాగే, చేగువేరాని పాతిపెట్టిన ప్రాంతాన్ని 30ఏళ్ల తర్వాత డిస్కవర్ చేసిన ప్రఖ్యాత అమెరికన్ జర్నలిస్టు జాన్ లీ ఆండర్సన్ గురించి మొదటిసారి మనకి తెలియజేసిన వాడూ ఈ ఉత్తమ జర్నలిస్టే. తెలుగు సాహిత్యంలో కె.ఎన్.వై పతంజలి ప్రాధాన్యం గురించీ, తెలుగు కళకి ఆర్టిస్ట్ మోహన్ కాంట్రిబ్యూషన్ గురించీ, తెలుగు సాహిత్య విమర్శని పదునుపెట్టిన రాచమల్లు రామచంద్రారెడ్డి కృషి గురించీ ప్రకాష్ వ్యాసాలు మళ్లీమళ్లీ చదువుకునేలా వుంటాయి. సొలోమోన్ విజయ్ కుమార్ 'మునికాంత పల్లె కథలు' చదివి, "ఏం రాశావ్ రా నా కొడకా" అని ప్రకాష్ దురుసుగా అనడం సంప్రదాయ పద్ధతిని బద్దలుకొట్టడానికే. 'నల్ల వంతెన' కథలు రాసిన నాగేంద్ర కాశీని, 'మైరావణ' రాసిన యువ రచయిత ప్రసాద్ సూరినీ భుజంతట్టి ప్రోత్సహించడం ప్రకాష్ ఎంతో బాధ్యతతో చేసిన పని. 'సాహిత్యంలో స్త్రీ సాహసం' అంటూ ఇప్పటి రచయిత్రుల గురించిన వ్యాసం %-% ప్రకాష్ ఇప్పటికీ విస్తృతంగా చదువుతున్నాడనడానికి ఒక నిదర్శనం. 'అనుభూతి గీతమై విరబూసిన వెన్నెల' అంటూ ఖదీర్ బాబు జ్ఞాపకాలకు ప్రకాష్ రాసిన ముందు మాట దాదాపు కవిత్వమే. చేరా, మద్దుకూరి చంద్రం, వేగుంట మోహన్ ప్రసాద్ గురించి రాసినా, అరుణ్ సాగర్, కలేకూరి ప్రసాద్, పైడి తెరేష్ బాబు గురించి రాసినా ఆప్యాయత నిండిన ఆ అక్షరాల్లో ఒక ప్రత్యేక ఆకర్షణ వుంటుంది. విశ్వనాథ, పెద్దిభొట్ల, బంగోరె, కేశవరెడ్డి, గుడిహాళం రఘునాథం లాంటి మహానుభావుల గురించి ప్రకాష్ గాఢమైన అనుభూతితో, ఒక ఉద్వేగంతో రాసే మాటలు కంటతడి పెట్టిస్తాయి. జర్నలిస్టుగా ప్రకాష్ 40 ఏళ్ల అనుభవాలూ, జ్ఞాపకాలతో మూడేళ్ల క్రితం వచ్చిన 'ఏలూరురోడ్ ఆత్మగీతం' పుస్తకం జనాదరణ పొందింది. ప్రకాష్ వ్యాసాలతో రెండో పుస్తకం 'ఖైరతాబాద్ చౌరస్తా' త్వరలోనే రాబోతోంది.

## సామాజిక న్యాయ యుగ పురుషుడు

# డా. బాబాసాహెబ్ అంబేద్కర్

### జన్మదిన ప్రత్యేక సంపాదకీయము,

**(మరో ఉదయం) :** ప్రతిభావంతుడు, దృష్టికోణాన్ని మార్చిన నాయకుడు, భారత రాజ్యాంగ రూపకర్త, సమానత్వానికి కట్టుబడి పోరాడిన సమ సమాజ రూప శిల్పి ం డా. బి.ఆర్. అంబేద్కర్ గారిని వివరిస్తుంది. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మౌ అనే చిన్న గ్రామంలో సుబేదార్ రాంజీ సత్పాల్ శ్రీమతి బీమా భాయ్ అనే పుణ్య దంపతులకు జన్మించారు. సామాజికంగా అణచివేయబడిన మహార్ వర్గానికి చెందిన ఆయన, చిన్ననాటి నుంచే కులవివక్షను ఎదుర్కొంటూ, విద్యను ఆయుధంగా మలుచుకొని సమాజపు నిర్మాణంలో అతి ముఖ్యమైన పాత్రను పాత్ర పోషించారు.

### విద్యా - సామాజిక విప్లవం.

డా. అంబేద్కర్ విద్యార్థి దశలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. విద్యతో తనకు ఎదురైన అణచివేతకు విద్యతోనే బదులిచ్చారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ, కొలంబియా యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో డాక్టరేట్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి లా డిగ్రీలను సంపాదించడం ఆయన అచంచల సంకల్పానికి నిదర్శనం. ఈ విద్య ఆయనను కేవలం పండితుడిగానే కాక, ప్రపంచంలోని ప్రతి విద్యార్థికి మార్గదర్శిగా తీర్చిదిద్దింది. "విద్య లేకపోతే విముక్తి లేదు" అన్న ఆయన వాక్యం, అణగారిన పేద వర్గాలకే కాకుండా అనేక మందికి వెన్నుదన్నుగా నిలిచింది.

### కులవివక్షపై విరుచుకుపడిన ఉద్యమ నేత.

అంబేద్కర్ గారి ఉద్యమాలు భిన్నమైన సామాజిక సమ సమాజ దృక్పథాన్ని బలపరిచాయి. మహాద్ చెరువులో నీళ్ల త్రాగే నీటి హక్కుల ఉద్యమం, దేవాలయ దేవాలయాల్లో దళితులకు ప్రవేశం కల్పించాలని చేసిన చారిత్రక ఉద్యమ సంఘటనలు కేవలం హక్కుల కోసం పోరాటమే కాక, అణగారిన పేద వర్గాలలో ఆత్మగౌరవాన్ని నూరిపోశాయి. సమాజంలో న్యాయం కలగలపాలంటే, సామాజిక అడ్డుగోడల తొలగింపే ప్రధాన మార్గమని ఆయన ఉద్యమించాడనేది అంబేద్కర్ నమ్మకం.

దేశాన్ని చెక్కిన రూప శిల్పి.

స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగ రచనకు ఏర్పాటైన సంఘానికి అధ్యక్షుడిగా నియమితుడైన అంబేద్కర్ అహోరాత్రులు శ్రమించి భారత రాజ్యాంగ రచనకు మౌలిక నిర్మాణం వేశారు. ఆయన సూత్రాలు సమానత్వం, మౌలిక హక్కులు, ధర్మనిరపేక్షత, జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని, దేశ నిర్మాణంలో ఆయా పేద వర్గాలకు అవకాశం కల్పించాయి. " అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికీ వాక్ స్వతంత్రాన్ని మత స్వేచ్ఛను, గౌరవాన్ని, అవకాశాన్ని అందించాలి" అన్న ఆయన దృక్పథం, నేటి భారతావనికి స్ఫూర్తిదాయకంగా నిలవడమే కాకుండా ప్రతి దేశానికి మన రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోంది.

### చెప్పులు కుట్టిన చేతులతోనే - చరిత్రను తిరుగ రాసిన చింతకుడు.

ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించి, అణచివేతల మధ్య పెరిగిన వ్యక్తి, కాలానుకూలమైన అధ్యయనంతో, స్పష్టమైన దృక్పథంతో దేశ చరిత్రను మలిచి దేశ జనాభాలో 90 శాతం ఉన్న వారి జీవితానికి సముచిత నిర్వచనం ఇచ్చారు. భారత రాజ్యాంగ రూపకర్తగా మాత్రమే కాక, రాజకీయ దార్శనికునిగా, ఉద్యమకారుడిగా, న్యాయవేత్తగా, మహిళా హక్కుల పోరాట యోధుడిగా ఆయన పాత్రను విస్తృతంగా విశ్లేషించాల్సిన అవసరం యువతకు ఎంతైనా అవసరం ఉంది.


### రౌండ్ టేబుల్ సమావేశాలు :-

బ్రిటిష్ ప్రభుత్వం 1930లో లండన్‌లో ఏర్పాటు చేసిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో, అంబేద్కర్ గారు భారత క్రొత్త రాజకీయ నిర్మాణం, మనువాదుల సాంస్కృతిక కుట్రలో భాగమైన అంటారనితనం, దళితుల హక్కుల పరిరక్షణ కోసం బలమైన వాదనలు వినిపించారు. భారత దేశంలో అంబేద్కర్ ఎదుర్కొన్న వివక్షతతో కూడిన ప్రత్యక్ష అనుభవాలు, దళితులు ఎదుర్కొంటున్న ఈ దేశ సంస్కృతి, వర్ణ వివక్ష, స్థితిగతులపై సుదీర్ఘమైన చర్చల అనంతరం ఒక న్యాయబద్ధమైన సమీక్షను అందించారు. 1931లో రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో, అంబేద్కర్ గారు దళితులకు "వేరు చేసిన ఎలక్టోరేట్" విధానాన్ని సమర్థించారు. ఆయన వాదన దళితులు హక్కుల పరిరక్షణకు రాజకీయంగా ప్రత్యేక నియోజకవర్గాలుగా గుర్తింపును పొందాలని బ్రిటిష్ వారికి సూచించారు. అయితే గాంధీ గారు ఈ విధానానికి వ్యతిరేకిస్తూ ఇది హిందూ సమాజాన్ని విభజిస్తుందని భావించి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం, గొడవ విమర్శలు, ప్రతి విమర్శలు జరిగాయి.

### పూణా ఒప్పందం విభేదాల నుంచి పరస్పర అంగీకారం.

రౌండ్ టేబుల్ సమావేశాల అనంతరం, బ్రిటిష్ ప్రభుత్వం వేరు చేసిన ఎలక్టోరేట్‌లను ఆమోదించగానే, గాంధీ గారు అ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరాహార దీక్షకు దిగారు. ఆ సమయంలో అంబేద్కర్ గారిపైన ప్రత్యక్ష దాడులకు పాల్పడే అవకాశాలు కూడా ఉండే పరిస్థితి నెలకొనేదని అ పరంపరలో జరిగిన చర్చల ఫలితంగా పూణా ఒప్పందం (1932) జరిగింది. దీనివల్ల దళితులకు వేరు చేసిన నియోజక వర్గాలకు బదులుగా, సాధారణ నియోజక వర్గాల్లో రిజర్వ్ చేయబడిన స్థానాల రూపంలో దళితులకు ప్రాతినిధ్యం లభించింది. ఈ ఒప్పందం ద్వారా అంబేద్కర్ రాజకీయం, సమానత్వం, ప్రజాస్వామ్యానికి మధ్య సమతౌల్యాన్ని కొంతమేరకు సాధించారని చెప్పవచ్చు.

### హోమ్ రూల్ - నెరవేరిన కళ.



కోవడమే కాకుండా, ఈ వాదన భవిష్యత్ భారత రాజ్యాంగ రచనలో రూపకల్పనకు ప్రేరణగా నిలిచింది. అంబేద్కర్ గారు హోమ్ రూల్ గురించి వివేకవంతమైన ఆలోచన విధానాన్ని ప్రత్యేక దృష్టిని ప్రదర్శించారు. శాసనం కేవలం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడమే కాకుండా, అణగారిన వర్గాలకు అవకాశాల సమానత్వం కలిగించే సాధనంగా రిజర్వేషన్లు అత్యంత ముఖ్యమని వాదించి విజయం సాధించారు. "పాలన మార్చడమే కాదు, పాలనలో జనాభా దామాషా ప్రాతిపదికన దేశంలో ఉన్న అన్ని వర్గాలకు స్థానం కల్పించడమే నిజమైన స్వతంత్రం" అన్న ఆయన వాదన నెగ్గించు

### మహిళల హక్కుల పరిరక్షణ - నిరసనగా రాజీనామా.

అనాది కాలం నుండి దేశంలో మహిళలు మోకాళ్లపైకి చీరలు ధరించాలనే నిబంధనతో పాటు కనీసం ఒంటిపై రవికె లేకుండా ఉండాలనే దుష్టాచారం ఉన్న పురవ కలం రోజులను గుర్తు చేస్తూ విటన్నింటి నుండి విముక్తి కలిగించాలని డా. అంబేద్కర్ తీవ్రమైన ఉద్యమాన్ని చేపట్టారు. అంతే కాకుండా స్వతంత్ర భారతంలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టడం ఆయన సాహసోపేత ప్రయత్నాల్లో ఒకటి. ఈ బిల్లులో, మహిళలకు సమాన వారసత్వ హక్కులు కల్పించడం. విడాకుల హక్కు చట్టం.పునర్వివాహ హక్కు చట్టం. దత్తత మీద సమాన హక్కులు కల్పించడం.మహిళలకు ఇలాంటి విప్లవాత్మక మార్పులు ప్రతిపాదించారు కాన సామాజిక ప్రతిఘటనతో ఈ బిల్లు ఆమోదం పొందలేకపోయింది. అందుకు నిరసనగా అంబేద్కర్ గారు తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. పరియావసానంగా మహిళల హక్కులపై అంబేద్కర్ గారి ఆలోచనలు ఆధునిక చట్టాల పునాదిగా నిలిచి నేడు ఒక్కొక్కటి అమలుకు నోచుకుంటున్నాయి. నేడు దేశంలో "సమాజ పురోగతికి సూచిక"గా పేర్కొన్నట్లు చెప్పవచ్చు.

### శ్రమజీవుల కోసం కార్మిక చట్టాలు.

డా. అంబేద్కర్ గారు కార్మికుల హక్కుల పరిరక్షణ విషయంలో అంతకు ముందుగానే అవగాహన కలిగి ఉన్న నాయకుడు. 1942లో లేబర్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేపట్టిన పలు కీలక నిర్ణయాలు నేడు భారత కార్మిక చట్టాల పునాదులుగా నిలిచాయి. రోజుకి 8 గంటల పని సమయం, ఈపీఎఫ్ వంటి నిబంధనలు, కర్మాగారాల్లో మహిళల హక్కులు వంటి పలు నిర్ణయాలు తీసుకొని పార్లమెంటులో ఆమోదింపజేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనాలు.

### మత మార్పిడి సమానత్వానికి మత స్వీకారం.

అంబేద్కర్ గారు 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. ఇది సామాజిక విముక్తికి ఓ నిశ్చిత ప్రణాళిక. "ఒక మతం నన్ను కేవలం వెట్టిచాకిరి చేసే బానిసగా, అంటరాని వారిగా చూసినప్పుడు, నన్ను మనుషులతో సమానంగా చూసే మతాన్ని నేను పూజించే స్థితిలో ఉండాలని కోరుకుంటున్నాను. నన్ను మానవుడిగా గుర్తిస్తుంది" అనే నమ్మకంతో ఆయన బుద్ధుని ధర్మాన్ని నమ్మి సుమారు 5 లక్షల మందితో బౌద్ధ మతాన్ని ఆశ్రయించారు. ఈ మార్పు అనేక వర్గాలకు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కలిగించింది.

### అంబేద్కర్ రచనలు ఆలోచనలో స్పష్టత.

డా. అంబేద్కర్ రచనలు - Annihilation of Caste, The Problem of the Rupee, Buddha and His Dhamma% వంటి గ్రంథాలు రచించిన ం ఆయన ఆలోచనా లోతును, సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకునే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. నేటికీ ఈ రచనలు అనేక సమాజపరమైన చర్చలకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయి.

### న్యాయవాదిగా నిబద్ధత సామాజిక ధర్మాము

న్యాయవేత్తగా అంబేద్కర్ గారు అనేక కేసులు నిర్విరామంగా వాదిస్తూ తీర్పులు అనుకూలంగా వచ్చేటట్టు సేవలు అందించారు. పలు కీలక తీర్పుల్లో అంబేద్కర్ వాదోపవాదలు సంఘర్షణ రూపేణా కనిపిస్తాయి. ఆయన న్యాయపరమైన వ్యాసంగాలు నైతికతపై గల అంకితభావం నేటి న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తూనే ఉన్నాయి.

### జాతీయ ఐక్యతకు ప్రతిబింబం - అంబేద్కర్.

అంబేద్కర్ గారు భారత ప్రజాస్వామ్యానికి ప్రతీక అన్ని సామాజిక వర్గాలను ఏకతాటిపైకి, ఒకే వేదికపై తెచ్చిన నాయకుడిగా పనిచేశారు. రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, మౌలిక సూత్రాలు వంటి అంశాలు దేశవ్యాప్తంగా సమతుల్యత సాధించేందుకు ఆయన చూపిన దూరదృష్టిని బట్టి వారిని కొనియాడక తప్పదు.

### సమకాలీన భారత జాతికి అంబేద్కర్ మార్గదర్శి.

నేటికీ అంబేద్కర్ గారి సిద్ధాంతాలు ం బోధించు, పోరాడు, సమీకరించు ((Educate, Agitate, Organize) భారత యువతకు, ఉద్యమకారులకు మార్గసూచిగా ఉన్నాయి. రాజ్యాంగం రూపకర్తగా ఆయన చూపిన దారిలో నడవాలంటే, కేవలం జయంతులు జరపడం కాదు. ఆయన ఆలోచనలను, ఉద్యమ తత్వాన్ని మన జీవితాల్లోకి చొప్పించడమే వారికి అందించే నిజమైన నివాళి. అతడొక యుగ పురుషుడు కాదు ం యుగాల మార్గదర్శి. ఆయన ఆలోచనలు గతానికి పరిమితం కావుబీ నేటిని స్పష్టంగా చూడగలిగే గొప్ప వ్యక్తిత్వం ఆయనది.


### నేటి భారతంలో అంబేద్కర్ ఆవశ్యకత.

నేటి సమాజంలో కూడా కుల, మత, వర్గ, లింగ విభేదాలతో దేశంలోని పాలకులు కొన్ని వర్గాలకు ఒక న్యాయాన్ని మరొక వర్గానికి మరొక న్యాయాన్ని కల్పించడం చూస్తున్నాం. అంబేద్కర్ భావజాలం "బోధించు, పోరాడు, సమీకరించు" నేటి యువతకు మార్గదర్శిగా నిలవాలి. శ్రమజీవుల నుండి మహిళల వరకు, ప్రతీ వర్గం ఆయన రచనల్లో స్ఫూర్తి నింపుతుంది. ఆయన భావజాలం ఒక వర్గానికో కులానికో పరిమితం కాక, సమాజ శ్రేయస్సు కోసం ఉద్యమించేవారికి సర్వజనీన బలంగా, అండగా నిలుస్తోంది.

### జయంతి వేళ ఒక ప్రేరణ.

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి అంటే కేవలం ఘనతాపూర్వక నివాళుల వేడుక కాదు. అది మనకు మన విలువలను, బాధ్యతలను గుర్తు చేసే రోజు. సమాజంలో అణగారిన వారికి వేదిక కల్పించేందుకు, సమానత్వాన్ని నిర్మించేందుకు మనమంతా కృషి చేయాల్సిన సమయం ఇది.బడికి నడవలేని బాలుడి నుండి, రాజ్యాంగాన్ని రాయగలిన మేధావి దాకా అంబేద్కర్ ప్రయాణించిన మార్గం రేపటి తరానికి కళల స్వప్నం ఒక అద్భుత గాథ. ఈ దేశ రాజ్యాంగ శిల్పికి, సామాజిక న్యాయ ధర్మానికి ప్రతీకగా నిలిచిన డా. బి.ఆర్. అంబేద్కర్ గారికి శత శత వందనాలు తెలియజేస్తూ వారి ఆశయాలను సాకారం చేయడానికి మేమెంతో ? మకాంత!! అని నినదిస్తూ పోరాడే ప్రతి ఒక్కరికి "బోధించు, పోరాడు, సమీకరించు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరమీ ముందుకు తీసుకు వెళ్దామని విజ్ఞప్తి చేస్తూ జై భీమ్ జై జై భీమ్ జై భారత రాజ్యాంగం.

రచన :- డాక్టర్ డి. భీంరాజ్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం.



డా. డి.భీమ్ రాజ్.

## భూకంపం మనిషి జ్ఞానాన్ని

# పరిహసించే ప్రకృతి విపత్తు.

భూమిని గురించి చెబుతూ ప్రఖ్యాత కవి దేవిప్రియ అది 'మధ్యమధ్యలో మతిభ్రమించే/ మమతానురాగాల మాతృమూర్తి' అంటారు. సకల సంపదలకూ పుట్టిల్లయిన నేలతల్లి ఎందుకనో ఆగ్రహించింది. శుక్రవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపాల పరంపర మయన్మార్, థాయ్‌లాండ్‌లను తీవ్రంగా దెబ్బతీయగా... మయన్మార్ ఇరుగు పొరుగు న్న భారత్, చైనాలను భూప్రకంపనలు వణికించాయి. ఈశాన్య భారత్, బెంగాల్, ఢిల్లీ తదితర చోట్ల ప్రకంపనలు కనబడగా, చైనాలో యునాన్, సిచువాన్ ప్రాంతాలు దీని బారినపడ్డాయి. ఈ భూప్రళయం ఒక్కసారిగా జనజీవనాన్ని తలకిందులు చేసింది. మృతులెందరన్న లెక్క వెంటనే తేలడం కష్టం. ఎందుకంటే కోటి 70 లక్షల జనాభాగల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఆకాశా న్నంటే భవనాలు చాలా వున్నాయి. వాటిల్లో అనేకం నేలమట్టమయ్యాయి. వేలాదిమంది ఇరుక్కు పోయారు. వర్తక, వాణిజ్య, ఉత్పాదక కార్యకలాపాలు ముమ్మరంగా సాగే వేళ భూకంపం రావటం ప్రాణనష్టాన్ని పెంచివుండొచ్చన్న అంచనాలున్నాయి. మయన్మార్‌లో సైనిక పాలనవల్ల పరిస్థితి తీవ్రత తెలియటం లేదంటున్నారు. అయితే భూకంప కేంద్రం ఆ దేశంలోని రెండో పెద్ద నగరమైన మాండలేకు సమీపంలో వుండటం, భూగర్భంలో 20%-% 30 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభ వించటాన్నిబట్టి నష్టం ఎక్కువుంటుందన్నది భూభౌతిక శాస్త్రవేత్తల అంచనా. నిరంతర ఘర్షణలతో అట్టుడుకుతున్న ఆ దేశంలో ఇప్పటికే 30 లక్షలమంది కొంపా గోడూ వదిలి అత్యంత దుర్భరమైన స్థితిలో బతుకీడుస్తున్నారు. ఒక్కో పట్టణం ఒక్కో సాయుధ ముఠా గుప్పిట్లో వుంది. ఇవిగాక సైన్యం అడపా దడపా వైమానిక దాడులు చేస్తోంది. ఈ భూకంపం ఆ దేశ జనాభాలో మూడోవంతుమందిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం వున్నదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. మిగిలిన వైపరీత్యాలు విరుచుకుపడే ముందు ఏదో రకమైన సూచనలందిస్తాయి. జాగ్రత్త పడటానికి కాస్తయినా వ్యవధినిస్తాయి. కానీ భూకంపాలు చెప్పా పెట్టకుండా విరుచుకుపడతాయి. రెప్పపాటులో సర్వం శిథిలాల కుప్పగా మారుతుంది. అపార ప్రాణనష్టం వుంటుంది. తప్పించు కున్నవారిని సైతం తీవ్ర భయోత్పాతం వెన్నాడుతుంది. భూమి లోలోతు పొరల్లో అనునిత్యం మార్పులు సంభవిస్తూనే వుంటాయి. భూభౌతిక శాస్త్రవేత్తలు చెబుతున్నదాన్నిబట్టి భూగర్భం ఏడు పలకలుగా విడివడి వుంటుంది. వీటిల్లో వచ్చే కదలికలూ, అవి తీసుకొచ్చే రాపిడులూ పర్యవసానంగా ఆకస్మికంగా శక్తి విడుదలవుతుంటుంది. ఆ శక్తి తరంగాల రూపంలో భూ ఉపరితలానికి చేరుతుంది. అది భూకంపం రూపంలో వ్యక్తమవుతుంది. ఖగోళంలో మానవుడు సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదు. అక్కడ జరిగే పరిశోధనలు అన్నీ ఇన్నీ కాదు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 2018లో ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ నిరుడు డిసెంబర్ 24న సూర్యుడి ఉపరితలానికి 60 లక్షల కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించింది. ఇది అత్యంత సమీపం వరకూ వెళ్లినట్టు లెక్క. కానీ కాళ్లకింద పరుచుకున్న భూమి లోలోతు పొరల్లో ఏం జరుగుతున్నదో ఆరా తీయటంలో వైఫల్యాలే ఎదురవుతున్నాయి. భూకంపాలపై సాగుతున్న పరిశోధనలు గతంతో పోలిస్తే ఎంతో కొంత ప్రగతి సాధించాయనే చెప్పాలి. ఫలానాచోట భూకంపం రావొచ్చని చెప్ప గలిగే స్థాయి వచ్చింది. కానీ అది నిర్దిష్టంగా ఎప్పుడు, ఎక్కడ వస్తుందో చెప్పటం మటుకు సాధ్యం కావటం లేదు. ఏడెనిమిదేళ్ల క్రితం దక్షిణ కాలిఫోర్నియా, దక్షిణమధ్య అలస్కా ప్రాంతాల్లో చాలా తక్కువస్థాయి ప్రకంపనలు నమోదైనప్పుడు భూ పొరల్లో ఏదో జరుగుతున్నదని, భూకంపం వచ్చే ప్రమాదమున్నదని శాస్త్రవేత్తలు ఊహించారు. ఆ తర్వాత ఉత్పాతం చోటుచేసుకుంది. అయితే సంభావ్యతను 85 శాతం వరకూ ఊహించవచ్చని, నిర్దిష్ట సమయాన్ని చెప్పటం అసాధ్యమనిఅంటున్నారు. ఇందులో చిక్కేమంటే... ముందే చెబితే జనం భయాందోళనల్లో కాలం వెళ్లదీస్తారు. ఆర్థిక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆ తర్వాత అంచనాలు తప్పితే అనవసర భయాందోళనలు సృష్టించారని శాస్త్రవేత్తలను తప్పుబడతారు. ప్రభుత్వం నేరుగా చేసిన అప్పు 98,088 కోట్లయితే, ష్యూరిటీ సంతకం పెట్టి కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పు 23,700 కోట్లు, ఇక రాజధాని పేరుతో ఇప్పటివరకు చేసిన అప్పు 31,000 కోట్లు. వెరసి 1,52,788 కోట్లు. ఇంతటి జగదేక అప్పారావు ప్రభుత్వం జగన్ సర్కార్‌ను అప్పులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేయబూనడాన్ని దాష్టీకం అనాలో, దగుల్బాజీతనం అనాలో తెలుసుకోవాలి. ఈ అప్పుల చిట్టా వ్యవహారం ఇక ఎంతమాత్రమూ దాచేస్తే దాగేది కాదు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇస్తున్న సమాచారాన్ని బట్టి, కాగ్ రిపోర్టుల ఆధారంగా, బడ్జెట్ పత్రాల సాక్షిగా జనంలోకి వాస్తవాలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం అప్పుల కుప్ప చేసిందన్న ప్రచారాన్ని ఇప్పుడెవ్వరూ నమ్మడం లేదు. జగన్ ప్రభుత్వ హయాంలో విధ్వంసం జరిగిందనే మాట చంద్రబాబుకు ఊతపదంగా మారింది. చివరికి కలెక్టర్ల సమావేశంలో కూడా 'గత ప్రభుత్వం విధ్వంసం చేసింద'ని మాట్లా డారు. ఇలా కలెక్టర్ల సమావేశాన్ని రాజకీయాలకు వాడుకున్న ముఖ్యమంత్రి ఈయన తప్ప మరొకరు ఉండకపోవచ్చు.

## కూకట్పల్లి నియోజకవర్గంలో

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం...




కూకట్ పల్లి : కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ మూలసూత్రాన్ని మార్చాలని అనుకోవడం అవివేకమన్నారు.లోక్ సభలో గాంధీజీ, అంబేద్కర్ గురించి అమిత్ షా మాటల తీరుపై ఆయన ఆగ్రహించారు.రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకుందన్నారు .రాజ్యాంగాన్ని మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలోకోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మరియు బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి ,విటల్ రెడ్డి, జమీర్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి, జమీర్, బర్కత్ అలీ , నరసింహ ,మహిళా బ్లాక్ అధ్యక్షురాళు ,, డివిజన్ అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు మృతదేహానికి ఘన నివాళి..

### కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి : కూకట్పల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు అనారోగ్య కారణాలతో నిన్న స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలిసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం నిజాంపేట రోడ్ లోని నాగరాజు గృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .గత 40 ఏళ్లుగా నాగరాజు జర్నలిజం వృత్తిపట్ల నిబద్ధతతో వ్యవహరించారని ఈ సందర్భంగా రమేష్ కొనియాడారు.

## వాయుపుత్రునికి ప్రత్యేక పూజ లు నిర్వహించిన

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..





శేరిలింగంపల్లి : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ బాలాజీ టెంపుల్ కమిటీ వారి ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా హాజరై వాయుపుత్రునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే రాంచందర్, పాండు ముదిరాజ్, రాజేంద్ర తివారి, అశోక్ పరీక్, మేగరాజ్, దినేష్, రమేష్, సుఖదేవ్, దిందయాల్, దేవేంద్ర, దామోదర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ప్రభుత్వ పథకం

# రేపటితో దరఖాస్తు గడువు ముగింపు..




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'రాజీవ్ యువ వికాసం' పథకానికి దరఖాస్తు గడువు రేపటితో ముగియనుంది. ఈ మేరకు నిన్నటి వరకు ఈ ప్రథకానికి దాదాపు 14 లక్షల మంది దరఖాస్తు చేసుకున్ననట్లు సమాచారం. వెబ్ సైట్ లో సాంకేతిక సమస్యలతో దరఖాస్తుదారులు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరిన్ని రోజులు గడువు పొడిగించాలని కోరుతున్నారు. ఇప్పటివరకు మీసేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 16 లక్షలకు పైగా క్యాస్ట్?, ఇన్?కమ్? ధ్రువీకరణ పత్రాలకు అర్జీలు వచ్చాయి.

## తెలుగు రాష్ట్రాల స్కూల్

# విద్యార్థులకు రెండు రోజులు సెలవు...



డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విద్యా సంస్థలకు రేపు (ఏప్రిల్ 14) సెలవు ప్రకటించారు. ఆదివారం సెలవు రోజుతో పాటు సోమవారం కూడా విద్యార్థులకు సెలవు లభించనుంది. ఈ సెలవు విద్యార్థులకు అదనపు విశ్రాంతిని అందిస్తుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా చాలా మంది వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆయన సేవలను, ఆదర్శాలను గుర్తు చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ రోజు ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఉంటుంది. అంబేద్కర్ జయంతి సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలుస్తుంది.

## ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వాహనదారుడు మృతి ..

### న్యాయం చేయాలని ఆందోళన చేసిన బాధిత కుటుంబంపై పోలీసుల లాఠీ ఛార్జ్

### హైదరాబాద్ - బాలానగర్ ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్య వల్ల ఆ వాహనదారుడు మృతి



బాలానగర్ : చలానా రాసేందుకు ట్రాఫిక్ పోలీస్ లు రన్నింగ్లో ఉన్న ద్విచక్రవాహనాన్ని ఆపే ప్రయత్నం చేసే ఈక్రమంలో అదుపుతప్పి బైక్ కిందపడటంతో.. ద్విచక్ర వాహనదారుడి తలపై నుంచి ఆర్టీసీ బస్సు ఏక్కడంతో ఆ వాహదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు, ద్విచక్రవాహనదారుడు.. ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తూ రోడ్డుపై ,వారి కుటుంబసభ్యుల తో ధర్నాకు దిగారు, అక్కడ బాలానగర్ నుంచి నర్సాపూర్ వెళ్లే రహదారిలో భారీగా ట్రాఫిక్ జామ్ అయిందని కుటుంబసభ్యులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసారు.



# మంగళగిరిలో మంత్రి లోకేష్

# 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన..



అమరావతి : భారతదేశంలోనే మంగళ గిరి ప్రభుత్వ ఆసుపత్రిని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని, మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరి లో ఆదివారం అత్యాధునిక వసతులతో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి మంత్రి నారా లోకేశ్ మరో మంత్రి కందుల దుర్గేష్?తో కలిసి భూమి పూజ చేశారు. ఆస్పత్రి నిర్మాణ నమూనా లను మంత్రులు పరిశీలిం చారు. గత ఎన్నికల సమయంలో మంగళగిరి వాసులకు అత్యాధునిక ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చానని దానిని నెరవేర్చబోతున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. అన్ని రంగాలలో మంగళగిరి నియోజకవర్గా న్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేంతవరకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చి న హామీ మేరకు మంగళగిరి ప్రజలకు చిరకాల స్వప్నమైన 100 పడకల ఆస్పత్రికి మంత్రి లోకేశ్ నేడు భూమి పూజ చేశారు. అత్యాధునిక వసతులతో ఆస్పత్రిని కేవలం ఏడాది కాలంలోనే పూర్తిచేయను న్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం ఇదే నెలలో టీడీపీ వ్యవస్థాపకు డు నందమూరి తారక రామారావు మంగళగిరిలో 30 పడకల ఆస్పత్రికి భూమి పూజ చేశారు. మళ్లీ 40 ఏళ్ల తర్వాత ఆయన మనవడు లోకేశ్ 100 పడ కల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం మంగళగిరి టిడ్కో నివాసాల వద్ద దివిస్ లేబరేటరీ ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి పథకా న్ని లోకేశ్ ప్రారంభించారు. ఇళ్ల పట్టాల రూపంలో వెయ్యి కోట్ల ఆస్తి పంపిణీ: మరోవైపు మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో చేపట్టిన 'మన ఇల్లు - మన లోకేశ్' తొలిదశ కార్యక్రమం నేటితో పూర్తవుతుంది. దాదాపు 3 వేల మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ తొలిదశ కార్యక్రమాన్ని నేటితో పూర్తి చేయనున్నారు. ఇవాళ మొత్తంగా 832 మంది లబ్ధిదారులు నారా లోకేశ్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టాలు అందుకో నున్నారు. నేటితో మొత్తం 3000 మంది లబ్ధిదారులకు ఇళ్లప ట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయనున్నారు. లబ్ధిదారులకు లోకేశ్ తన సొంత ఖర్చులతో బట్టలు, పసుపు కుంకుమ పెట్టి, భోజనాలు ఏర్పాటు చేసి ఉచితంగా పట్టాలు అందచేస్తున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు చూసేలా వెయ్యి కోట్ల ఆస్తిని ఇళ్ల పట్టాల రూపంలో పేదలకు పంపిణీ చేశామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి ప్రజలు తనకిచ్చిన మెజారిటీతో విమర్శకులకు సౌండ్ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఎప్పుడూ మంగళగిరేనా రాష్ట్రం మొత్తం తిరగాలని చంద్రబాబు సూచించారని వెల్లడించారు. మంగళగిరి లో తన పరువు కాపాడి గౌరవం పెంచిన వారికే తన తొలి ప్రాధాన్యమని నాన్నకు చెప్పానన్నారు.

# అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ని కలిసిన నడిగడ్డ

# తాండ నాయకులు ఫార్చునైట్స్ అపార్ట్మెంట్ కాలనీవాసులు

### సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ శ్రీకాంత్



శేరిలింగంపల్లి :మియాపూర్ డివిజన్ పరిధిలోనీ నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోని ఎస్ ఆర్ ఫార్చ్యూన్ సిటీ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు, నడిగడ్డ తాండ మైనార్టీ నాయకులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. దీనిపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోని ఎస్ ఆర్ ఫార్చ్యూన్ సిటీ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు,నడిగడ్డ తాండ వాసులు,స్థానికంగా ఉన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తమను కలవడం జరిగినదని,ఎస్ ఆర్ ఫార్చ్యూన్ సిటీ అపార్ట్మెంట్స్, నడిగడ్డ తాండ లో స్వయంగా వెళ్లి పర్యటించి సమస్యలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కాలనీలో మౌళికవసతులు కల్పిస్తామన్నారు, కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ అభివృద్ధికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని తెలిపారు, మియాపూర్ డివిజన్ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, అష్రఫ్,ఎస్ ఆర్ ఫార్చ్యూన్ సిటీ అపార్ట్మెంట్స్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వెనిగళ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శివరామకృష్ణ, అశోక్ బాబు,శివదేవ్,అనిల్ రెడ్డి,హరీష్, "నడిగడ్డ తండా వాసులు," షేక్ ఇలియాస్,షేక్ సలీం,కలీల్, జాఫర్, అబ్బాస్, ఇస్మాయిల్, ఫహీం, ఫర్దీన్, సాబేర్, సుఫీయన్, చాన్, మహమ్మద్ సలీం,ఆయన్, మహబూబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల భూములకే రక్షణ కల్పించకపోతే

## సామాన్య ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారు...

### నమస్తే శేర్లింగంపల్లి కార్యక్రమం 28వ రోజు



శేరిలింగంపల్లి : శేర్లింగంపల్లి జనసేన పార్టీ కార్యకలాపాలలో భాగంగా, ప్రేమ్నగర్ కాలనీ, ఎస్ -బ్లాక్, ఏ -స్ట్రీట్ నం.14 వద్ద ఉన్న పోచమ్మ తల్లి ఆలయ స్థలాన్ని స్థానికులు అక్రమంగా ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని స్థానికులు పలు సార్లు ఫిర్యాదులు చేసి జరిగింది. జనసేన పార్టీ శేర్లింగంపల్లి టీం, మియాపూర్ పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి ఆలయ స్థలం మరియు పరిసరాలను పరిశీలించారు. స్థానికుల మాటలు:"ఇక్కడ ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. కానీ సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోబడడం లేదు. వాటర్ బోర్డు, జీహెచ్ఎంసి, హెచ్ఎండిఎ వంటి సంస్థలు దృష్టి పెట్టడం లేదు." స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు అయినా అధికారుల మౌనానికి కారణం ఏమిటి ముడుపుల రాజకీయాల వల్ల గ్రేటర్ హైదరాబాద్ లో దేవాలయాల స్థలాలను కూడా రక్షించలేకపోతే, సామాన్య ప్రజల హక్కులను ఎలా కాపాడతారు అని జనసేన పార్టీ అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చి వేయాలని మరియు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. లేకపోతే, ఈ సమస్యను ఉద్యమ స్థాయికి తీసుకెళ్లిపోతామంటూ హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో: నిరంజన్ కుమార్, శ్రీనివాస్, రవితేజ, శివకుమార్ , సురేష్ , నాగేంద్ర గార్లతో పాటు అనేకమంది జనసైనికులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న

## బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి




శేరిలింగంపల్లి: ఓల్డ్ రామచంద్రపురం హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు ,బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది, అదేవిధంగా అమీన్పూర్ లో అద్దెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, ఆగారెడ్డి ,అనిల్ చారి గార్ల ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం రామచంద్రపురం బొంబాయి కాలనీలో నిఖిల్ బృందం ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లోనూ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, జి శ్రీనివాస్, నరసింహ, ఎల్లారెడ్డి ,విజయ్ గౌడ్, యాదయ్య, అరవింద్, మల్లేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ హిందూ బంధువులందరూ శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నంతగా ఉత్సాహంగా హనుమాన్ జయంతి వేడుకల్లోనూ పాల్గొన్నారు అని, ఇకపై జరగబోయే అన్ని వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని, ఆ దేవుని ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరుకున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేద్దాం...


### గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా




శేరిలింగంపల్లి: : బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా . నేడు అనగా 13/04/2025 న శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగుడా లో గోడకు వాల్ పోస్టర్ అంటిస్తూ కార్యకర్తలందరు సభను విజయవంతం చేయాలని అలాగే బిఆర్ఎస్ పార్టీ చేసిన మంచి పనుల గురించి ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

## హైదరాబాద్లో చెత్తను తొలగించేందుకు రోబోలు..




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర పారిశుద్ధ్యంపై దృష్టి సారించి, రోడ్లను శుభ్రం చేయడానికి ఆటోమేటెడ్ ఎలక్ట్రిక్ చెత్త సేకరణ రోబోలను పరిచయం చేసింది. ఈ రోబోలు జీహెచ్ఎంసీ అధికారుల ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమయ్యాయి. తక్కువ సమయంలో ఎక్కువ చెత్తను సేకరించే సామర్థ్యం ఈ యంత్రాలకు ఉంది. నగర రోడ్లను స్వయంచాలకంగా శుభ్రపరిచే ఈ సాంకేతికత వినూత్నమైనది. మానవ వనరులపై ఆధారపడకుండా ఈ రోబోలు సమర్థవంతంగా పనిచేస్తాయి. పర్యావరణ హితంగా ఉండే ఈ ఎలక్ట్రిక్ రోబోలు శక్తిని ఆదా చేస్తాయి. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే, దీనిని విస్తరించే అవకాశం ఉంది. నగర పరిశుభ్రతలో ఈ చర్య ఒక ముందడుగుగా పరిగణించబడుతోంది. ఈ రోబోలు చెత్త తొలగింపును వేగవంతం చేస్తాయి. హైదరాబాద్ను మరింత శుభ్రమైన నగరంగా మార్చడమే ఈ పథకం లక్ష్యం.

## ఆర్టీసీ బస్సులో తాగుబోతు వీరంగం..

## పొట్టు పొట్టు కొట్టిన యువతులు



సిద్దిపేట : ఆర్టీసీ బస్సులో ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. బస్సులో ఉన్న అమ్మాయిలతో అసైభ్యంగా ప్రవర్తిస్తూ వారిపై దాడికి యత్నించాడు. దాంతో ఆ యువతులంతా కలిసి ఆ తాగుబోతుకు తగిన శాస్తి చేశారు. బూతులు తిట్టాడు. దీంతో ఆ యువతులు కూడా ఎదురుతిరిగారు. అతడ్ని కాలితో తన్నడంతోపాటు కర్రతో కొట్టి బుద్ధి చెప్పారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఓ తాగుబోతు యువతులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వీరంగం సృష్టించాడు. వేములవాడ నుంచి సిద్దిపేటకు వెళుతున్న ఆర్టీసీ బస్సు.. సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద ఆగిన సమయంలో మద్యం సేవించి బస్సులో ఎక్కాడు, తంగళ్లపల్లి మండలం సారంపల్లి మీదుగా బస్సు వెళుతున్న సమయంలో యువతులతో అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు.

## మానస నృత్య కళా కేంద్రం..
## గురువు... శిష్యులకు కళా భూషణ్ అవార్డు.

-అవార్డు అందుకుంటున్న ధర్మవరం మానస నృత్యకళాకేంద్రగురువు,శిష్యబృందం

-ధర్మవరం మానస నృత్య కళాకేంద్రానికి కళాభూషణ్ అవార్డు.




ధర్మవరం, : హైదరాబాద్లోని రవీంద్రబారతిలో సిరిఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన ఆలిండియా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్ట్-2025 కార్యక్రమం లో ధర్మవరంకు చెందిన మానస నృత్య కళాకేంద్రగురువు, శిష్యబృందంకు కళా భూషణ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మానసనృత్య కళాకేంద్ర గురువు మానస, శిష్యబృందంకు ముఖ్యఅతిధిగా హాజరైన ఎంపీఆర్ కృష్ణయ్య, దైవేజ్ఞశర్మచేతులమీదుగా కళాభూషణ, అయోధ్య రామ అవార్డును ప్రధానం చేసి సత్కరించారు.

## భారత రాజ్యాంగ రచయిత.... డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం.

-అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచిన బిజెపి నాయకులు.

-జలియాన్ వాలా భాగ్ అమరవీరుల త్యాగం మరువలేనిది.



ధర్మవరం రూరల్ : భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు, మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన మేరకు ధర్మవరం పట్టణం కళాజ్యోతి సర్కిల్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని బిజెపి నాయకులు ఆదివారం శుభ్రపరిచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ........ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు నరేంద్ర మోడీ సారద్యం లోని బిజెపి తోనే సాధ్యం అని అన్నారు.రేపు ప్రతి పోలింగ్ బూత్ లో ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించాలని జాతీయ నాయకత్వం పిలుపునిచ్చింది అని తెలిపారు. అదేవిదంగా 1919 ఏప్రిల్ 13వ తేదీ జరిగిన జలియాన్ వాలా భాగ్ అమరవీరుల కు నివాళి అర్పించారు.ఆనాటి బ్రిటిష్ నిరంకుశ వైఖరి ని కార్యకర్తలకు తెలియ చేశారు. దేశ చరిత్ర లో అదొక చీకటి రోజు అని అన్నారు.వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, శంకర చంద్రశేఖర్, ప్రవీణ్, పోతుకుంట రాజు,నబిరసూల్, నాగభూషణ, సోమ్లా నాయక్, సాకే రవి కుమార్,జి.ఆదిమూర్తి,మహేష్, చెన్నా ఆదినారాయణ, పూలకుంట మహేష్,కుంచపు రవి,రాధమ్మ, నాగారత్నమ్మ, మహాలక్ష్మి,దామోదర్, రామకృష్ణ,ఈశ్వర్ నాయక్, ముని తదితరులు పాల్గొన్నారు.

## టు వీలర్ ఢీ.... పిల్లవానికి తీవ్ర గాయాలు.

-గుర్తు తెలియని టూ వీలర్ మాదేశ్ ను ఢీ.. ఎడమ కాలుకు తీవ్ర గాయాలు.

-మెరుగైన చికిత్స కోసం మాదేశ్ ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలో గల రాజేంద్రనగర్ కు చెందిన మాదేశ్ వయస్సు 7 సంవత్సరాలు, తండ్రి శివ అను బాలుడు వారి ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా గుర్తు తెలియని టూ వీలర్ మాదేశ్ ను ఢీ కొట్టింది. మాదేశ్ ఎడమ కాలుకు తీవ్ర గాయం అయినందున కుటుంబ సభ్యులు గమనించి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించినారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మాదేశ్ ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం ఒక గొప్ప మానవ సేవ..

రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్




శేరిలింగంపల్లి:: మియాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఆర్ కే వై టీ అధ్యక్షులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే , బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఎం. రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎండా కాలంలో బాటసారుల దహదీర్తి తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ చలివేంద్రాల ఏర్పాటు చెయ్యాలని సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి ప్రతి మనిషిలో కలగాలని రవికుమార్ యాదవ్ సూచిస్తూ,చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అయితే, కొన్నిచోట్ల చలివేంద్రాల నిర్వహణ సరిగా ఉండటం లేదు,పరిశుభ్రత పాటించకపోవడం, తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.కాబట్టి చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, శుభ్రంగా ఉంచడం కూడా చాలా ముఖ్యమని నిర్వాహకులకు తెలియపరుస్తూ. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలని ,ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి నీటిని అందించి, వారి ముఖాల్లో చిరునవ్వును చూద్దాం. ఇదే నిజమైన "మానవ సేవ" సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, మనోహర్ గౌడ్, మాణిక్ రావు,రాజేష్ గౌడ్, శ్రీనివాస్, జితేందర్, శివరాజ్ ,ప్రసాద్, రాము, శ్రీనివాస యాదవ్, ముఖేష్ గౌడ్,సురేష్ ముదిరాజ్ ,విజయేందర్, ప్రభాకర్ ,చంద్రకాంత్, ప్రవీణ్,పాపయ్య,చందు,గోపి, మంజుల మొదలగు వారు పాల్గొన్నారు.

## సగర సంగం బలోపేతానికి కృషి చేస్తాం

గ్రేటర్ హైదరాబాద్ యువగలం అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి:: సగర సంగం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్ చౌదరి, గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి రాయదుర్గం సగర (ఉప్పర) సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి దినేష్ చౌదరి, నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సగర సంఘానికి అన్ని విధాలుగా భవిష్యత్లో అండగా నిలుస్తామని అన్నారు. రాయదుర్గం సగర సంఘం కార్యాలయానికి ఫర్నీచర్, పలు సామగ్రి వారు అందజేశారు. అనంతరం సగర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలు, షీల్డ్లు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సగర సంఘం అధ్యక్షుడు బాలరాజు సాగర్, ఉపా ధ్యక్షుడు డిండి పరందాములు సాగర్, డిండి రాము సాగర్, ఇండ్ల నవీన్, బిల్లం శాంతన్, సాయి, వేణు, మహేష్ , రవీందర్ సాగర్, రాజశేఖర్ సాగర్, కురుమూర్తి సాగర్, మనేం సాగర్, శ్రీను సాగర్, నాగరాజు సాగర్, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## యలమంచి ఉదయ్ కిరణ్ అన్న..
# జన బంధువు నీవన్న"పాట ఆవిష్కరణ

ప్రజా సేవకు అంకితమైన నాయకుడిపై స్ఫూర్తిదాయక గీతం



శేరిలింగంపల్లి:: శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకుడు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పరమైన విశిష్టతను పురస్కరించుకుని రూపొందించిన "యలమంచి ఉదయ్ కిరణ్ అన్న జన బంధువు నీవన్నపాట ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాటను విడుదల చేశారు. హన్మకొండకు చెందిన ప్రముఖ రచయిత శ్రీకాంత్ రచించిన ఈ గీతం, యువతకు స్ఫూర్తినిచ్చేలా, నాయకత్వ లక్షణాలను ఆవిష్కరించేలా రూపొందింది. యలమంచి ఉదయ్ కిరణ్ విశేష సేవా కార్యక్రమాలు.సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక హితకార్యాలు నిర్వహించారు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్, జియోమెట్రీ బాక్స్ పంపిణీ వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలకు ఆహార మరియు ఫలాల పంపిణీ వికలాంగులకు స్పెషల్ ఆర్టికల్స్, ఉచిత మెడికల్ క్యాంపులు,జి హెచ్ ఎం సి కార్మికుల కు అన్నదాన కార్యక్రమాలు, ఉచిత కంటి పరీక్షలు, మందుల పంపిణీ,మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానాలు,యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ మరియు పోటీల నిర్వహణ పేద విద్యార్థుల ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్ వారికి అన్నదాన కార్యక్రమం రాజకీయ కార్యకలాపాల్లో చురుకైన పాల్గొనడం: కాంగ్రెస్ పార్టీకి అంకితమైన కార్యకర్తగా, ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విశేష బాధ్యతను తీసుకున్నారు.గణతంత్ర వేడుకలు, రైతు రుణ మాఫీ వార్షికోత్సవాలు,రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు,డివిజన్ కార్యకర్తల పుట్టినరోజుల సన్మానాలు,రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యక్ష చర్యలు,వినాయక మండపాల సందర్శనలు, దేవాలయ కార్యక్రమాలు, అన్నదానాలు పాట విడుదల సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ: యలమంచి ఉదయ్ కిరణ్ యువతకు ఆదర్శంగా నిలిచే నాయకుడని, సమాజానికి సేవ చేసే లక్ష్యంతో ముందుకుసాగుతున్న వ్యక్తిత్వమున్న నాయకుడిగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం స్ఫూర్తిగా, సామాజిక సేవల పరంగా మార్గదర్శిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: యలమంచి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టీమ్ యలమంచి సభ్యులు, నియోజకవర్గ ప్రముఖ



నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి ,కృష్ణ గౌడ్,సాజిద్ , మియాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గారు, బండారు శ్రీనివాస్ ముదిరాజ్,విజయ్ ముదిరాజ్ , వినోద్, శ్రీకాంత్ ,మధు,ప్రణీత్,ధర్మ,సింహాచలం, గురువులు,సుబ్బరాయుడు, వెంకటేశ్వ రావు,బాల మురళి, శ్రీనివాస్ ,వీరభద్రరావు , వీజేఆర్ సుబ్బారెడ్డి, డి రమణ, నాగరాజు, నాయుడు, సుబ్బారెడ్డి, పవన్, వంశీ, ప్రవీణ్, చారి, సాయి,వినోద్, అభిరామ్,శ్రీకాంత్ చౌదరి, కృష్ణ రెడ్డి, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు..సహా పలువురు కార్యకర్తలు మరియు యువత భారీగా హాజరయ్యారు.

## జలియన్ వాలా బాగ్ అమరవీరులను స్మరిస్తూ నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ దినం

ప్రజా ఉద్యమాలతో నే రాజ్యాంగ పరిరక్షణ

యంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్




శేరిలింగంపల్లి:: మియాపూర్ డివిజన్ ముజఫర్ అహమ్మద్ నగర్ యం సి పి ఐ (యు)పార్టీ కార్యాలయం లో మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జలియన్ వాలాబాగ్ అమరవీరుల స్మారకానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బ్రిటిష పాలకుల పాలనను మైమరిపిస్తుందని జనరల్ డయ్యర్ తరహాలో నియంత్రత్వాన్ని ప్రదర్శిస్తుందని భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని యం సిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అన్నారు. ఈరోజు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపులో భాగంగా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు జి శివాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మరియు దేశ స్వాతంత్రోద్యమ కార్యకర్తలు సైఫుద్దీన్ స్విచ్లు మరియు సత్యపాల్ అరెస్టును నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ లోని అమృత్సర్లో జలియన్వాలాబాగ్ పార్కులో పంజాబు ప్రజల నూతన సంవత్సరం సందర్భంగా అంటే బైషాఖి ఉత్సవాల సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ డయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి చెందిన గుర్కా మరియు సిక్కు పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టుముట్టిన డయ్యర్ సైన్యం నిరాయుదులైన ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండు సామాగ్రి పూర్తి అయ్యేంతవరకు కాల్పులు జరిపించాడని పార్క్ లో ఉన్న బావిలో ఆత్మరక్షణకు ప్రజలు దూకి మరియు కాల్పుల్లో వందలాది మంది ప్రజలు మరణించినట్టు దాదాపు 1200 మందికి పైగా గాయపడ్డారని వారి పోరాట స్ఫూర్తి ఎంతో చిరస్మరణీయమన్నారు. అలాంటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి బిజెపి మోడీ పాలకులు అనుసరిస్తున్న ఫాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశభక్తియుత కార్పోరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణకై స్వేచ్ఛ సమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మత విశ్వాసాలు ఆచారాలు ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేసి ప్రజల అవసరాలను విస్మరించే మోడీ ప్రభుత్వానికి తగిన విధమైన ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని కోరారు. పాలకుల వినాశనకర విధానాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అంగడి పుష్ప మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు యం డి సుల్తానా బేగం, కోడిపాక రాజు, ఎండి అమీనా బేగం ,తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల నిట్టూర్పులో కళాశాల పరిస్థితి.

-కళాశాల ఏర్పడినప్పుడు ఫస్ట్...
ఇప్పుడు ఫలితాలలో లాస్ట్.

-కళాశాలకు అన్ని సౌకర్యాలు ఉన్న... విద్యార్థుల కొరత.

-అధునాతన సౌకర్యాలు గల ఏకైక కళాశాల.

-ఒకప్పుడు ఈ కళాశాలలో సీటు కావాలంటే గగనమే!

-ఎందరో విద్యార్థులు ఈ కళాశాలలో
చదివి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు.

-ఇప్పుడు ఈ కళాశాల విద్యార్థులు
లేక దయనీయమైన స్థితిని ఎదుర్కొంటోంది.

-ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న
విద్యావేత్తలు, అధికారులు, ప్రజలు.

ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపితం నుండి ఒక ప్రత్యేకమైన పేరుపొందింది. అనంతపురం జిల్లాలో అన్ని కళాశాలల కంటే అతిపెద్ద, విశాలమైన అన్ని హంగులతో అన్ని గ్రూపులతో పేరుగాంచిన కళాశాలగా పేరు ప్రసిద్ధిగాంచింది. క్రమశిక్షణలో, మార్కులలో క్రీడలలో జిల్లాలోనే మొదటిగా పేరు గాంచిన కళాశాలగా గుర్తింపు పొందింది. విశాలవంతమైన క్రీడా మైదానంతో హాకీ, బాల్ బాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ ఆటలతో జిల్లాలో ప్ర ప్రథమం అని చెప్పవచ్చు. గతంలో ప్రిన్సిపల్ దగ్గర నుంచి కళాశాల లెక్చరర్స్ వరకు పోటీ తత్వంతో సబ్జెక్టుల యందు మార్కులు తెప్పించుటలో పోటీపడి ఎంతో క్రమశిక్షణ గల కళాశాలగా గుర్తింపు పొందింది. ఇక్కడ చదివిన విద్యార్థులు ఒక ఉన్నత స్థాయిలలో స్థిరపడ్డారు. ఈ కళాశాల ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచింది.

### గతంలో ఈ కళాశాలలో సీట్లు దొరకడం కష్టం:-

ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ ఇ సి గ్రూపులు కలవు. స్థాపితంలో అరకొర సౌకర్యాలతో ప్రారంభమై ఒక ఉన్నత స్థాయికి చేరి పేరు పొందిన కళాశాలగా అధికారులలో గుర్తింపు పొందింది. చుట్టు ప్రక్కల గ్రామాల విద్యార్థుల సైతం ఇక్కడికి వచ్చి చదువుకునేవారు. ఈ కళాశాలలో సీటు రావడం ఒక గగనం. ఈ కళాశాలలో అంత సులభంగా సీటు దొరికేది కాదు. ఇక్కడ చదివిన వారు ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడ్డారు. రాజకీయ వేత్తల దగ్గర నుంచి సాధారణ ఉద్యోగుల వరకు ఈ కళాశాలలో చదివిన వారే ఎక్కువగా ఉంటారు. గ్రూప్ -1 స్థాయి నుండి కండక్టర్ వరకు ఎంతోమంది ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ఈ కళాశాల అప్పటికే కార్పొరేట్ కళాశాల రీతిలో లెక్చరర్స్ పోటీపడి చదువు చెప్పేవారు. ఇప్పుడు అదే రీతిలో ధర్మవరం పట్టణంలో నెలకొన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలను సాధిస్తూ, పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ కళాశాలలో చేరుటకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. కళాశాల లెక్చరర్స్ బృందం యొక్క స్ఫూర్తి, పట్టుదల, క్రమశిక్షణతో చదువు, అడ్మిషన్ల ప్రచారంలో ప్రిన్సిపాల్, లెక్చరర్స్ స్ఫూర్తి మరువలేనిది అని చెప్పవచ్చు.

### ఒకప్పుడు వెలుగు.... ఇప్పుడు దయ నీయస్థితి:-

అంత పేరుగాంచిన కళాశాల ఇప్పుడు దయనీయమైన స్థితికి చేరుకోవడం నిజంగా దురదృష్టకరం. "మొదట పరిమళించిన పువ్వు... అందంగా వెలిగి... చివరికి వచ్చేసరికి పరిమళం నశించినట్లు.....' ఈ కళాశాల స్థితి అని చెప్పవచ్చు. అప్పుడు 500 పై చిలుకు గల విద్యార్థులు ఉండేవారు. ఇప్పుడు 100కు పడిపోయిందంటే మనమే ఆలోచించాలి. ఉన్న సిబ్బంది బాధ్యతగా పనిచేస్తున్నారా....? బాధ్యతలు మరిచారా....? బాధ్యతగా చదువు చెపితే ఎందుకు విద్యార్థులు కళాశాలలో చేరరు. చదువులోపమా....? విద్యార్థుల క్రమశిక్షణలోపమా....? అని విద్యావేత్తలు, ప్రజలు వాపోతున్నారు.

### అదనపు ఒకేషనల్ గ్రూపు అమలు:-




గతంలో ఈ కళాశాలకు విద్యార్థులు అధికం కావడం, సీట్లు దొరకపోవడం. తద్వారా విద్యార్థుల అభిరుచుల తగ్గట్టు ప్రభుత్వం ఒకేషనల్ గ్రూపులు ప్రారంభించారు. ఈ గ్రూపులలో అధికంగా విద్యార్థులు చేరడం, ఈ గ్రూపు ద్వారా ఉద్యోగాలు పొందడం ఆనందించ దగ్గర విషయం. కానీ మామూలు గ్రూపులతో పోలిస్తే ఒకేషనల్ గ్రూపులో విద్యార్థులు చేరే వారి సంఖ్య పర్వాలేదు అనిపిస్తోంది. ఫలితాల పట్ల మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థుల ఫలితాలు మామూలు గ్రూపులతో పోలిస్తే ఒకేషనల్ గ్రూపు ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నట్లు వ్యక్తమౌతోంది.

### శనివారం వెలువడిన ఫలితాలు:-

జనరల్ కోర్సులలో శనివారం వెలబడిన ఇంటర్ ఫలితాలలో శ్రీ సత్యసాయి జిల్లాలో అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల 78% పాస్ పర్సంటేజ్ తో మొదటి స్థానం నిలువగా, ధర్మవరం బాలుర ప్రభుత్వ పాఠశాల 17%తో చిట్టచివరి స్థానంలో నిలిచింది. అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆమడగూరు ప్రభుత్వ కళాశాల 100% ఫలితాలతో జిల్లాలో మొదటి స్థానంలో నిలువగా, ధర్మవరం ప్రభుత్వ కళాశాల 44% తో జిల్లాలో చివరి స్థానంలో నిలిచింది. ఈ ఫలితాలలో మొదటి, ద్వితీయ సంవత్సరంలో జిల్లాల్లో చివరి స్థానంలో నిలవడం పట్ల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో.... వేచి చూడాలి. ఇకనైనా అడ్మిషన్స్ పరంగా, ఫలితాల పరంగా అధికారులు, కళాశాల లెక్చరర్స్ దృష్టి కేంద్రీకరించి ఈ కళాశాలకు పూర్వవైభవం తీసుకురావాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పక్కనే ఉన్న ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ విభాగంలో 68.74% , ద్వితీయ సంవత్సరంలో 85.11% తో ఉత్తీర్ణత సాధించి పట్టణంలో తమకు తామే సాటి అని మరొకసారి నిరూపించు ఉన్నది.

ఒకేషనల్ గ్రూపు ఫలితాలు:-

జూనియర్ విభాగంలో కదిరి ఒకేషనల్ కళాశాల 81%తో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవగా, ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 24%తో చివరి స్థానంలో నిలిచింది. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కదిరి ప్రభుత్వ బాలికల కళాశాల 96%తో ప్రథమ స్థానంలో నిలువగా కొత్తచెరువు ప్రభుత్వ కళాశాల 52%తో చివరి స్థానంలో నిలిచింది.

### కష్టాల నిట్టూర్పులో కళాశాల పరిస్థితి:-

ధర్మవరం ప్రభుత్వ కళాశాలలు అన్ని సదుపాయాలు ఉన్న అన్ని సబ్జెక్టులకు అనుభవం కలిగిన లెక్చరర్స్ ఉన్న ప్రభుత్వం, గవర్నమెంట్ కళాశాలలకు కోట్లు ఖర్చు పెడుతున్న ఫలితాల విషయంలో "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది..."వీరి వ్యవహార శైలి. ఫలితాలలో ప్రైవేటు కళాశాలలకు దీటుగా పోటీ పడలేక పోవడం ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఎంతో ప్రతిభ కలిగిన లెక్చరర్స్ ఉన్న ఫలితాల విషయంలో మాత్రం ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఫలితాల విషయంలో ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల ఫలితాలు ఏమాత్రం పోటీలో నిలువకపోవడం బాధాకరం.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి దేశానికి తీరని లోటు- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్






అనకాపల్లి, : వనజీవి రామయ్య మృతి సమాజానికి తీరని లోటు ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను మన దేశం కోల్పోయింది అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ గారు విచారం వ్యక్తం చేశారు.ఇంటి పేరును వనజీవిగా మార్చుకున్న దరిపల్లి రామయ్య గారి జీవితం అందరికీ ఆదర్శం కోటికి పైగా మొక్కలు నాటి రికార్డు సృష్టించారు.కొన్ని నెలల క్రితం హైదరాబాదులో ఎక్స్పీరియం పార్కు ప్రారంభోత్సవంలో రామయ్య గారి దంపతులకు సన్మానించడం వారితో ప్రకృతి గురించి చర్చించే అవకాశం రావడం పట్ల ఎప్పటికి గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉండిపోతారని కొనియాడారు.పద్మశ్రీ అవార్డు ఆయన సేవలకు ఒక గుర్తింపు మాత్రమే, కానీ ఆయన చూపించిన మార్గం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుంది అని మనందరం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని తెలిపారు.వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.మనం ఒక మొక్కను నాటడమే వనజీవి రామయ్య కి అందించే నిజమైన నివాళులు అని తెలియజేశారు.

# ముఖ్యమంత్రికి ఎయిర్ పోర్టులో ఆత్మీయ వీడ్కోలు పలికిన అనకాపల్లి ఎం.పీ





అనకాపల్లి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు కడప జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.శుక్రవారం ఒంటిమిట్ట వేదికగా జరిగిన రాములువారి కళ్యాణ ఉత్సవమునుకు సతీసమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించు కార్యక్రమం లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం కడప విమానాశ్రయానికి తిరుగు పయనమయ్యారు.ఈ సందర్భంగా అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కాసేపు ముచ్చటించారు.మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత మరియు ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు ముఖ్యమంత్రి కి ఆత్మీయ వేడుకలు పలికారు.

# అనకాపల్లి లో భారీ గాలి వాన.




అనకాపల్లి, : అనకాపల్లి ప్రాంతాలలో భారీ ఈదురు గాలులతో కూడిన వాన కురిసింది. దీనికి మామిడి, అరటి పంటలకు భారీగా వాటిల్లింది. కొన్ని చోట్ల విద్యుత్ స్థంబాలు విరిగి పోవడం, విద్యుత్ వైర్లు తెగి పడిపోయాయి. రైల్వేస్టేషన్ సమీపం పాత్రుడు కాలనీ లో విద్యుత్ స్థంభ విరిగి ఒక ఇంటిపై కూలిపోయింది. దీనితో విద్యుత్ వైర్లు తెగి ఇంటిపై పడ్డాయి. తృటిలో ప్రాణాపాయం తప్పింది.

# ఉతరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ నూకాంభిక అమ్మ వారి రాష్ట్ర పండగ 15వ దినోత్సవం





అనకాపల్లి, : మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ (రామకృష్ణ )పర్యవేక్షణలో జరుగుతున్న శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 15 వ రోజు శుక్రవారం రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ గౌరీ అన్నమయ్య కోలాట బృందం ఎన్ . రామ బుజ్జి, ఎన్. లక్ష్మి ,బి. రమాదేవి, గాజువాక, నృత్య దీపిక, కూచిపూడి అకాడమీ ఎల్ ఇంద్రాణి, నరేంద్ర విశాఖపట్నానికి చెందిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవరపాలెం గౌరీ పరమేశరుల దేవస్థానం చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, రిటైర్డ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బుద్ధ అప్పారావు , గావరకార్పొరేషన్ డైరెక్టర్, విల్లూరి హరికృష్ణ , బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు పొలిమేర నాయుడు, బీజేపీ ప్రముఖ నాయకులు బొడ్డేడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముఖ్య అతిథి బుద్ధ అప్పారావు మాస్టర్ మాట్లాడుతూ నెలరోజుల పాటు ఉత్సవాలను సంబరాలు గా నిర్వహిస్తున్న మాజి మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ శ్రీ నూకాంబిక దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్లబాబు), ధర్మకర్త మారిశెట్టి శంకర్రావు, నిర్వాహకులు తిమ్మపాత్రుని చక్రవర్తి,సకల గోవిందరావు, గండేపల్లి మురళి పాల్గొన్నారు.

# నుకాంబికా అమ్మవారి ఉత్సవాల్లో పిల్లల కోసం ఏర్పాట్లు సంతృప్తి కరం:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం.



అనకాపల్లి: : నుకాంబికా అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు మేరకు బాలల హక్కులు,వారి సంక్షేమానికి దేవస్థానం అధికారులు ప్రాధాన్యత కల్పించడం సంతృప్తి దాయకంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శనివారం ఉదయం సీతారాం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు,అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వాహణాధికారి రాంబాబు,సిబ్బంది మురళిలతో కలసి కలయదిరిగారు,క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన తల్లి పాలు పెట్టే ప్రత్యేక కేంద్రాలు,చంటి పిల్లలతో వచ్చే తల్లిదండ్రులకు,విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ లైన్లు,పిల్లలకు వేడి పాలు,బిస్కెట్లు పంపిణీని పరిశీలించారు,ఆలయ ప్రాంగణంలో బాలల హక్కులు,వారి సంక్షేమానికి సంబంధిత చట్టాలు,ప్రభుత్వ పథకాలుపై ఏర్పాటు చేసిన బ్యానర్లు ఏర్పాటును పరిశించారు,దివ్యాంగ పిల్లలకు సమకూర్చిన ట్రై సైకిళు ్,ప్రత్యేక మెడికల్ క్యాంపులును పరిశీలించారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ గత నెల ఐదున ఆలయ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జరిపిన సమీక్ష సమావేశంలో సూచించిన ప్రతీ బాలల అంశానికి ప్రాధాన్యత కల్పించడం సంతృప్తిదాయకంగా ఉందని అన్నారు,ఇదే స్ఫూర్తితో మాసోత్సవాల్లో బాలల హక్కుల పరిరక్షణలో ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా విజయవంతంగా ముగించాలని సూచించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రాంబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ సూచనలు,సలహాలతో బాలల హక్కులకు పూర్తి ప్రాధాన్యత కల్పిస్తూనే విజయవంతంగా ముగిస్తామని చెప్పారు,ఈ పర్యటనలో దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్.సి యువతకు స్వయం ఉపాధిపథకాలు

## జిల్లాలో 266 యూనిట్ల స్థాపనకు రూ.11.03 కోట్లు



జియ్యమ్మవలస/పార్వతీపురం : పార్వతీపురం, ఏప్రిల్ 12 : జిల్లాలో షెడ్యూల్డు కులముల కార్యాచరణ ప్రణాళిక 2025-26 క్రింద ఎస్.సి యువతకు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు కోరడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో 20,692 మంది ఎస్.సి. నిరుద్యోగ యువతీ యువకులకు రూ.862.69 కోట్లతో స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. రూ. 2.50 లక్షల నుండి రూ.20 లక్షల విలువగల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకములు అమలు చేస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో 266 యూనిట్లను రూ.11.03 కోట్ల విలువతో ఏర్పాటు చేయుటకు అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో సబ్సిడి రూ.4.34 కోట్లు, బ్యాంకు లోను రూ.6.14 కోట్లు, లబ్దిదారుని వాటా రూ.55.14 లక్షలుగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ పథకాలను పొందుటకు ఆసక్తి గల ఔత్సాహిక షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తులను ఈ నెల 14వ తేదీ నుండి వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి మే 10వ తేదీ వరకు గడువు ఉందని ఆయన చెప్పారు.

**పథకాల వివరాలు.**

**ఐ ఎస్ బి సెక్టారు క్రింద - టైప్-1 క్రింద**

1)ఫ్లవర్ బోకే మేకింగ్ డెకరేషన్, 2) వర్మి కంపోస్టు %ఒ% ఆర్గానిక్ మేన్యూర్, 3) వెబ్సైట్ డెవలప్ మెంట్ ఐ.టి.సర్వీసు, 4) ఎల్.ఐ.డి.బల్బు ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, 5) ప్లంబింగ్ %ఒ% ఎలక్ట్రిషియన్ సర్వీసెస్, 6)వాటర్ బాటిల్స్ రీ ఫిల్ %ఒ% ప్యూరిఫికేషన్ 7) వాటార్ రీ సైకిలింగ్ %ఒ% అప్ సైకిలింగ్ బిజినెస్. ఐ ఎస్ బి సెక్టారు టైప్-1లో రూ.2.50 లక్షలు నుండి రూ.3 లక్షల లోపు యూనిట్లు 49 ఉన్నాయని చెప్పారు. వీటి మొత్తం విలువ రూ.1.35 కోట్లు కాగా, సబ్సిడీ రూ.49 లక్షలు, బ్యాంకు ఋణము రూ.79.39 లక్షలు, లబ్దిదారుని వాటా రూ.6.76 లక్షలు (సబ్సిడీ 60%, బ్యాంకు ఋణము 35% లబ్దిదారుని వాటా 5% సబ్సిడీ రూ. 1.00 ఒక లక్ష మించకుండా)

ఐ ఎస్ బి సెక్టారు టైప్ - ఎఎ క్రింద - 1) మొబైల్ రిపేరింగ్ %ఒ% ఎలక్ట్రానిక్ సర్వీసెస్, 2) సోప్ డిటర్జెంట్ మేకింగ్ 3) ఫిష్ ఫార్మింగ్ (ఆక్వా కల్చర్), 3)అడ్వెంచర్ టూరిజం (ట్రెక్కింగ్ కేంపింగ్, 4) మొబైల్ కార్ వాష్ %ఒ% సర్వీసు, 5) బేకరీ కన్ఫెక్షనరీ,

6)బ్రిక్ క్లీన్ %ఒ% ఫ్లై ఆష్ బ్రిక్ ప్రొడక్షన్, 7) సెరికల్చర్ (సిల్క్ ప్రొడక్షన్) 8) వాటర్ ప్యూరిఫికేషన్ %ఒ% ఆర్.ఓ. ప్లాంట్ సెట్ అప్, 9)వెల్డింగ్ %ఒ% ఫాబ్రికేషన్ యూనిట్, 10) జ్యూట్ బాగ్ %ఒ జుజూ% ఫ్రెండ్లీ ప్రొడక్షన్ మేకింగ్ 11) సోలార్ ఎనర్జీ ప్రోడక్ట్ సిల్స్ %ఒ% ఇన్ స్టాలేషన్, 12) సోలార్ పేనల్ అసెంబ్లింగ్ %ఒ% ఇన్ స్టాలేషన్ 13) కోయర్ ప్రోడక్ట్ 14) ఫోటోగ్రఫీ%ఒ% వీడియోగ్రఫీ స్టూడియో 15)ఆయుర్వేదిక్ క్లీనిక్ %ఒ% హెర్బల్ మెడిసిన్ స్టోర్ 16)జనరిక్ మెడికల్ షాపు 17)బ్యూటీ పార్లర్ 18)మెడికల్ ల్యాబ్ ఐ ఎస్ బి సెక్టారు టైప్ - ఎఎ క్రింద - రూ.3 లక్షలు దాటిన యూనిట్లు 134 ఉన్నాయని, వాటి మొత్తం విలువ రూ.5.15 కోట్లు, సబ్సిడీ రూ.2 06 కోట్లు, బ్యాంకు ఋణము రూ.2.83 కోట్లు, లబ్దిదారుని వాటా రూ. 25.73 లక్షలు (సబ్సిడీ40%, బ్యాంకు ఋణము 55% లబ్దిదారుని వాటా 5%) ఐ ఎస్ బి సెక్టారు టైప్-%×××% క్రింద రూ.10 లక్షలు దాటిన యూనిట్లు (సబ్సిడీ 40%, బ్యాంకు ఋణము- 55%, లబ్దిదారుని వాటా -5%) పథకం : %జు.ఎ.దీప్వతీఎ% ఛార్జింగ్ యూనిట్ ట్రాన్స్ పోర్టు సెక్టారు - 3 లక్షలు నుండి 10 లక్షలు యూనిట్లు 81, మొత్తం పథకము విలువ రూ.4.33 కోట్లు, సబ్సిడీ రూ.1.63 కోట్లు, బ్యాంకు ఋణము రూ.2.48 కోట్లు, లబ్దిదారుని వాటా రూ. 21.65 లక్షలు (సబ్సిడీ 50%, బ్యాంకు లోన్- 45%, లబ్దిదారుని వాటా 5%) పథకములు: 1) పాసింజర్ ఆటో (3 వీలర్, ఇ-ఆటో) 2) పాసింజర్ ఆటో (4 వీలర్) 3) పాసింజర్ కార్ (4 వీలర్) గూడ్స్ ట్రక్. అగ్రికల్చర్ సెక్టార్ క్రింద డ్రోన్ లు 5 మంది గ్రూప్ కి 1 యూనిట్ చొప్పున మొత్తం 2 యూనిట్లు పథకము విలువ రూ.20.00 లక్షలు, సబ్సిడీ రూ.16.00 లక్షలు, బ్యాంకు ఋణము రూ. 3.00 లక్షలు లబ్దిదారుని వాటా రూ.1.00 లక్షలు (సబ్సిడీ - 80%, బ్యాంకు ఋణము -15%, లబ్దిదారుని వాటా -5%) కార్యనిర్వాహక షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ కార్యనిర్వహక సంచాలకులు (ఫోన్ నెంబరు : 9652600967, 9642460838, 9849905958), సంబంధిత మండల అభివృద్ధి అధికారి / మున్సిపల్ కమీషనర్ కార్యాలయములలో సంప్రదించవచ్చని చెప్పారు.

# సినీ హబ్ గా విశాఖ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కి భూమి కేటాయిస్తాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





భీమునిపట్నం, సినిమా పరిశ్రమను తరలించడం ద్వారా విశాఖను సినీ హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. హైదరాబాద్ లో సినీ పరిశ్రమ కు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయడం కూడా దీనికి ఒక కారణంగా పేర్కొన్నారు. కేవలం ఒక క్లబ్ గానే కాకుండా సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడ శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని తెలిపారు. తిమ్మాపురం సమీపంలోని ఫిల్మ్ నగర్ సెంటర్ ను శనివారం సందర్శించిన ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేకమంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. అల్లు అరవింద్ వంటి స్టార్ట్ ప్రొడ్యూసర్ లు స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ క్లబ్ లో లేని విధంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోర్ కమిటీ సభ్యుల తదనంతరం వారి వారసులు ఆ పదవుల్లో ఉండేలా నిబంధనలు మార్చుకున్నారని విమర్శించారు. విశాఖలో ప్రతిష్టాకరమైన వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, సెంచరీ క్లబ్ వంటి క్లబ్ లు అనేక ఏళ్లుగా నడుస్తున్నా, ఫిల్మ్ నగర్ సెంటర్ లా ఎప్పుడూ వివాదాస్పదం కాలేదన్నారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం గతంలో తొట్లకొండపై ప్రభుత్వమిచ్చిన 10 ఎకరాల భూమిపై పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తపరచడంతో వెనక్కి తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ పరిశ్రమకు చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి సెంటర్ కు అవసరమైన భూమిని కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు వైసీపీ హయంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను రాజకీయ పునరావాస కేంద్రంగా తయారు చేశారని గంటా మండిపడ్డారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా తనపై ఉందన్నారు. మధ్యతరగతికి సైతం అందుబాటులో ఉండేలా సభ్యత్వ రుసుం నిర్ణయించిన సెంటర్ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండాలనే ఆలోచనతో పాత కమిటీని రద్దు చేసి, కొత్తగా ఎన్నికలకు వెళ్లాలని సభ్యులు నిర్ణయించారని వివరించారు. రాజకీయాలకు, గ్రూపులకు తావు లేకుండా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడిగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ఉన్నతమైన క్లబ్ గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు.

# డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి కారణంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్ ) కార్యక్రమం నిర్వహించబడదు



## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్

అనకాపల్లి, : తేదిన డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినందున ఏప్రిల్ 14వ తేది సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణణ్ తెలిపారు.

# ముదిరాజ్ కాలనీ లో మంచి నీటి బోరు.



అనకాపల్లి /మునగపాక, : ఎలమంచి నియోజక వర్గం మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గారి సహకారంతో ముదిరాజ్ కాలనీలో జే జే ఎం ఎస్ నిధుల్లో మంచినీటి బోరుకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం శనివారం ముహూర్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ గ్రామ అధ్యక్షులు మొల్లేటి నారాయణరావు, జనసేన పార్టీ నాయకులు మొల్లేటి ఆనంద్, పల్లి నరసింహారావు, బిజెపి నాయకులు సూరిశెట్టి రాము, వార్డ్ మెంబర్ కాండ్రేగుల మహాలక్ష్మి నాయుడు, మొల్లేటి పవన్, మద్దాల గణేష్, రాపేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సిటి జర్నలిస్ట్స్ వెల్ఫేయిర్ అసోసియేషన్ నూతన కార్యాలయంను ప్రారంభించిన పత్రిక ప్రముఖులు

: విశాఖపట్నం : ఏప్రిల్ 12 జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని సిటి జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించినట్లు సంబంధిత అధ్యక్షులు శ్రీమంతుల మనోజ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా నూతన కార్యాలయాన్ని సీనియర్ పాత్రికేయులు మరియు లీడర్ పత్రిక అధినేత వివి రమణమూర్తి చేతుల మీదుగా ఎన్ఏడి నందు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.అదేవిధంగా వెల్ఫేర్ సభ్యులను ఆయన అభినందించి ఆశీర్వదించారు ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ విలువలతో కూడిన జర్నలిజం వైపు అడుగులు వేయాలని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మరొక ముఖ్య నేత సీనియర్ జర్నలిస్ట్ విశాఖ టుడే దినపత్రిక ఎడిటర్ సూరె మహేష్ బాబు కమిటీ సభ్యులను అభినందించి ఆశీర్వదించారు .జర్నలిస్టు సంక్షేమానికి అందరూ కలిసి కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో సిటి జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రేగిడి రూపగుణ,సెక్రటరీ కందుకూరి మహాలక్ష్మి ,జనరల్ సెక్రెటరీ బన్నా సింహాద్రి ,ఆర్గనైజర్ కోరాడ చంద్రశేఖర్ ,పిల్ల గోపికృష్ణ, రామకృష్ణారెడ్డి, పిఆర్ఓ రవికుమార్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు..!






## టిడిపి మహిళా అనంతలక్ష్మి

# చేతిలో మోసపోయిన వారికి న్యాయం చేయాలి!..

## కొత్తూరు నరేంద్రని చెప్పుతో కొట్టడం ఎంతవరకు సమంజసం!...

## బీఎస్పీ ప్రధాన కార్యదర్శి కోన గురువయ్య యాదవ్




విశాఖపట్నం :: టిడిపి మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి చేతిలో మోసపోయిన వారికి న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రధాన కార్యదర్శి కోన గురువయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడుతూ అనంతలక్ష్మి, ఆమె భర్త వెంకట్రావు కలిసి గాజువాక ప్రాంతంలో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పార్టీ మహిళా నాయకురాలుగా ఉండి, కొత్తూరు నరేంద్రను చెప్పుతో కొట్టడం ఎంతవరకు సమంజసం అని ఆమెను ప్రశ్నించారు. మచ్చ లేదని చెప్పుకుంటున్న అనంతలక్ష్మి గాజువాక ప్రాంతంలోని గాజుల లక్ష్మి, వెలమ వెంకటరమణ, పిల్ల ధనలక్ష్మి, ఎర్ర రాజేశ్వరి, తదితరులను మోసం చేయడమే కాక, వేధింపులకు గురిచేసారని ఆరోపించారు. 2019 నుండి 2024 వరకు ఆమె అనేక బాగోతాలు నడిపిందని, ఆమెపై పార్టీ ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగారు. జగన్ భార్య పట్ల అనుచితంగా మాట్లాడిన టిడిపి నాయకున్ని పార్టీ నుండి సస్పెండ్ చేశారని, అనంతలక్ష్మిని ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. ఆమెతో మోసగింపబడిన బాధితులకు న్యాయం చేయించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతలక్ష్మి చెప్పుతో కొట్టిన కొత్తూరు నరేంద్ర మాట్లాడుతూ తనను పలు విధాలుగా అనంతలక్ష్మి మోసం చేసిందని, తనపై చేసిన ఆరోపణలు నిరాధారం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతలక్ష్మిపై తగు చర్యలు తీసుకోవాలని కొత్తూరు నరేంద్ర కోరారు. గాజువాక, గోపాలపట్నం, తదితర పోలీస్ స్టేషన్లో అనంతలక్ష్మి పై ఎఫ్ఐఆర్ లు ఉన్నాయని, వాటిని మీడియా ప్రతినిధులకు కొత్తూరు నరేంద్ర చూపించారు. స్థలాల ఉన్నాయని, ప్లాట్లు ఉన్నాయని పలువురుని నమ్మించి అనంతలక్ష్మి, ఆమె భర్త రిజిస్ట్రేషన్ పేరుతో మోసాలు చేశారన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన శ్రీ వివేకానంద...




చోడవరం,: చోడవరం పట్టణంలో శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఈ వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న గాడి భవాని (బుచ్చయ్యపేట) 1000 కి 986 మార్కులతో చోడవరం మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. బైబీసీ విభాగంలో చోడవరం కు చెందిన బండి నవ్యత 1000 కి 975 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అంతేకాక 900 కు పైబడి 7 గురు విద్యార్థులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 కి గాను 463 మార్కులతో సిహెచ్ వందన (కవ్వగుంట), జె. లాస్యశ్రీ (గోవాడ), సిహెచ్ శిరీష (గోవాడ) కైవసం చేసుకున్నారు. బైపీసీ విభాగంలో కె. భూమిక (దిబ్బపాలెం) 440 మార్కులకు గాను 427 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. అంతేకాక 400 మార్కులు పైబడి 16 మంది విద్యార్థులు సాధించారు. ఇటువంటి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే పౌరులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రామారావు దేవుడు నాయుడు, శంకర్ అధ్యాపక బృందం విద్యార్థులు కు అభినందినలు తెలియజేశారు.

## అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం



స్థానిక ఒకటవ వార్డు, జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారతీయ ఇంజినీరింగ్ దిగ్గజం, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ సోవియట్ యూనియన్ కు చెందిన వ్యోమగామి యూరీ గగారిన్ 1961 ఏప్రిల్ 12 న, వోస్టోక్ 1 అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్టమొదటి మానవుడిగా చరిత్రపుటలకెక్కారని ఈ యాత్రలో ఆయన భూమి చుట్టూ ఒకసారి ప్రదక్షిణ చేసి, 108 నిమిషాల పాటు అంతరిక్షంలో గడిపారని ఈ చారిత్రాత్మక సంఘటనను పురస్కరించుకొని మొదటి మానవ అంతరిక్ష ప్రయాణాన్ని స్మరించుకుంటూ 2011లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతరిక్ష పరిశోధనలో మానవాళి యొక్క ఉమ్మడి ఆసక్తిని నొక్కి చెబుతూ, ఏప్రిల్ 12వ తేదీని "అంతర్జాతీయ మానవ అంతరిక్ష విమాన దినోత్సవంగా' ప్రకటించిందని అంతర్జాతీయ మానవ అంతరిక్ష విమాన దినోత్సవం మానవజాతికి అంతరిక్ష యుగం ప్రారంభాన్ని గుర్తుచేసుకుంటుందని నేటి ప్రపంచంలో అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతికత యొక్క ముఖ్యమైన సహకారాన్ని పునరుద్ఘాటిస్తుందని శాంతియుత ప్రయోజనాల కోసం బాహ్య అంతరిక్షాన్ని అన్వేషించడానికి మరియు నిర్వహించడానికి ఆకాంక్షలను ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయుడు నరహరిశెట్టి రమేష్ మాట్లాడుతూ 2011, ఏప్రిల్ 11న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 65వ సెషన్‌లో ఈ దినోత్సవం ప్రకటించబడిందని తెలియజేశారు.

## టీడీపీ సంస్థాగత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల!!!



చోడవరం / బుచ్చయ్యపేట,: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ పార్లమెంటు పరిధిలోని సంస్థాగత ఎన్నికలను మే 15వ తేదీ లోపు నిర్వహించాలని తెలిపారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోకివాడ కోటేశ్వరరావు నోటిఫికేషన్ విడుదల చేస్తూ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మే 15 వ తేదీ నాటికి మండల పరిధిలోని ఎన్నికల అబ్జర్వర్లను నియమించడం జరుగుతుందని అదేవిధంగా ఈ ఎన్నికలలో మహిళలకు, మైనారిటీలకు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బూతు, గ్రామస్థాయి కమిటీలను ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ మధ్య కుటుంబ సాధికారిక సారధులను ఏప్రిల్ 20 తేదీ మధ్య క్లస్టర్ యూనిట్, మండల పరిధిలో అనుబంధ మరియు డివిజన్ కమిటీలను ఏప్రిల్ 23వ తేదీ నుండి 30 తేదీ మధ్య నియోజకవర్గం పరిధిలో అనుబంధ కమిటీలు మే 1 నుండి 7వ తేదీ మధ్య పార్లమెంట్ కమిటీ పార్లమెంట్ పరిధిలో అనుబంధ కమిటీలను మే 8 నుండి 15 వ తేదీ మధ్య నిర్వహించాలని నోటిఫికేషన్ విడుదల చేశారు.

## కేజీబీవీలో లైబ్రరీ రూమ్స్ కంప్యూటర్ సైన్స్ లాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా





భీమునిపట్నం మండలం గొల్లలపాలెం గ్రామంలో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికా విద్యాలయం లో ప్రహరీ గోడ, లైబ్రరీ రూమ్, కంప్యూటర్ రూమ్, సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదులు భీమిలి శాసన సభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించ బడ్డాయి. ప్రహరీ నిర్మాణం కి 34.80 లక్షలు మరియు సైన్స్ ల్యాబ్, లైబ్రరీ,కంప్యూటర్ ల్యాబ్, అదనపు తరగతి గదులకు 41.60 లక్షలు ఖర్చు అయ్యింది. ఈ కార్యక్రమానికి ప్రేమ్ కుమార్. సమగ్ర శిక్షా చంద్ర శేఖర్ రావు. భీమిలి జోనల్ కమిషనర్ అండ్ 2,కార్పొరేటర్ గంటా నూకరాజు. ఎస్. ఎం. సి చైర్మన్ చందవరపు కుమార్. వైస్ చైర్మన్ ఇంటి రవణమ్మ. కమిటీ మెంబర్స్,విద్యార్థినుల తల్లిదండ్రులు , విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి. బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇన్ఫోసిస్ కోర్సుల్లో 175 సర్టిఫికెట్స్ సాధించిన ప్రవల్లిక ను శాలువతో సన్మానించి,అభినందించారు. చివరిలో గంటా శ్రీనివాసరావు విద్యార్థినులతో మాట్లాడి తీయించుకున్నారు.

## ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి సప్తమ బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ




భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల వారి కుటుంబ సభ్యుల స్వహస్తములతో ఆవిష్కరించారు ఈ బ్రహ్మోత్సవాలు తేదీ . 09-05-2025 శుక్రవారం నుండి 14-05-2025 బుధవారం వరకు ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి,భానోజిరావు, శ్రీనివాసరావు, కోశాధికారి బంగార్రాజు, హరినాథరెడ్డి,వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా జరుపబడునని ఆలయ ట్రస్టీస్ తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, , విష్ణు ,శ్రీ ముప్పిరాల అనంతాచార్యుల పర్యవేక్షణలో జరుగునని తెలియ జేశారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో...పార్వతీపురం

# మన్యం జిల్లా ప్రభంజనం: కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్



మన్యం జిల్లా..సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు.రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానం లో నిలిచిన జిల్లా ప్రథమ సంవత్సరం లో 70%, ద్వితీయ సంవత్సరం లో 81% ఉత్తీర్ణతమూడేళ్ల క్రితం ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యా పరిమళాలు విరబూస్తున్నాయి. విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అనూహ్య ఫలితాలు నమోదయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలోనూ 70%, ద్వితీయ సంవత్సరంలో 81% ఫలితాలు నమోదు కావటమే ఇందుకు తార్కాణం. 26 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాల్లో, పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలదొక్కుకుంది. మునుపటి ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో ఉండగా, గత ఏడాది ఇంటర్మీడియట్ ఒకేషనల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విషయం విధితమే. శనివారం విడుదలైన పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తమ సత్తా నిరూపించాయి. వీటిలో మన్యం జిల్లాలో ఉన్న 14 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో రికార్డు స్థాయిలో ఫలితాలు నమోదు అయ్యాయి. మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంకుగాను 8315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 6582 మంది ఉత్తీర్ణులయ్యారు. 79% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరంకుగాను ఎనిమిది,8,318 మంది విద్యార్థులు హాజరవ్వగా, 7,065 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 84.9% ఉత్తీర్ణత నమోదయింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో సాధించిన ఈ ఉత్తీర్ణత, రాష్ట్రస్థాయిలో గణాంకాల పరంగా 6వ స్థానంలో,7వ స్థానంలోనూ నిలిచాయి.

### వివిధ యాజమాన్యాల పరిధిలో కళాశాలల ఉత్తీర్ణత శాతాలు ఇలా..

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరానికి గాను 1937 మంది విద్యార్థులు హాజరు కాగా, 1349 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 70 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 1605 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1294 మంది ఉత్తీర్ణులయ్యారు. 81% ఉత్తీర్ణత నమోదయింది. రాష్ట్రస్థాయి గణాంకాలతో పోల్చితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరంగా, ఇవే అత్యధిక%శీ%. హై స్కూల్ ప్లస్ నుండి ప్రథమ సంవత్సరంలో 70 మంది విద్యార్థ హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. 71.7% ఉత్తీర్ణత నమోదయింది. కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 295 మంది విద్యార్థులు హాజరు కాగా, 276 మంది ఉత్తీర్ణులయ్యారు. 93.5% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 244 మంది పరీక్షలు హాజరు కాగా, 237 మంది ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో ల్లో ప్రథమ సంవత్సరం నుండి 345 మంది హాజరు కాగా, 284 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం సంబంధించి 227 మంది హాజరు కాగా, 209 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 286 మంది విద్యార్థులు హాజరు కాగా 264 మంది ఉత్తీర్ణులయ్యారు. 92.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 220 మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 212 మంది ఉత్తీర్ణులయ్యారు. 96.3% ఉత్తీర్ణత నమోదయింది. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల్లో, ప్రథమ సంవత్సరం నుండి 947 మంది హాజరు కాగా, 920 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 941 మంది విద్యార్థులు హాజరు కాగా, వీరిలో 930 మంది ఉత్తీర్ణులయ్యారు.98.8% ఉత్తీర్ణత నమోదయింది. ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 1987 మంది విద్యార్థులు హాజరు కాగా 1372 మంది ఉత్తీర్ణులయ్యారు. 69% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2098 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు 1727 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది.

### ఒకేషనల్ విభాగంలో ఉత్తీర్ణత శాతం ఇలా...

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ జూనియర్ కళాశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ అనైడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరానికి సంబంధించి 2,448 మంది విద్యార్థులు హాజరు కాగా, 2,063 మంది ఉత్తీర్ణులయ్యారు. 84.2% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2,564 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 2,218 మంది ఉత్తీర్ణులయ్యారు. 86.5 % ఉత్తీర్ణత నమోదయింది. ఇదిలా ఉండగా.. సెకండ్ ఇయర్ పరీక్షలకు ప్రైవేట్ గా వివిధ యాజమాన్యాల జూనియర్ కళాశాల నుండి 294 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 163 మంది ఉత్తీర్ణులయ్యారు. 55.4% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు ప్రైవేట్ గా 125 మంది హాజరు కాగా, వీరిలో 75 మంది ఉత్తీర్ణులయ్యారు. 60 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

## సన్ స్కూల్లో అభినందన సభ




భీమునిపట్నం.స్థానిక సన్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన అభినందన సభలో సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ వారు భీమిలి వేదికగా తేదీ. 7-4-25 అనగా సోమవారం నాడు జిల్లా స్థాయి రగ్బీ సెలక్షన్స్ నిర్వహించారని,ఈ సెలక్షన్స్ లో ఎంపికైన సన్ స్కూల్ విద్యార్థులు రెండు రోజులు (14%ష్ట,15ష్ట% ఏప్రిల్ 2025)అనంతపురం,డిటిసి పోలీస్ గ్రౌండ్లో జరుగబోవు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటున్నారని తెలియజేశారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులందర్నీ విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ... అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలలో శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులందరిని ప్రత్యేకంగా అభినందించారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. టీకా కార్యక్రమం పరిశీలన: డాక్టర్ జగన్మోహన్



మన్యం జిల్లా..సీతానగరంమండలం లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బుడ్డిపేట గ్రామంలో టీకా కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు.టీకా అర్హుల జాబితాను పరిశీలించి షెడ్యూల్ ప్రకారం సకాలంలో టీకాలు వేయడం జరుగుతుందా అని పిల్లల వయస్సు తేదీలను గమనించారు.వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు.వ్యాక్సిన్ వయల్స్, వివిఎం,ఏఇఎఫ్ఐ కిట్ ను తనిఖీ చేశారు.టీకా వేసిన వివరాలను యూవిన్,ఆర్సిహెచ్ పోర్టల్స్ లో వెంటనే నమోదు చేయాలనిఆదేశించారు.అనంతరం పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతీ నెలా పిల్లల బరువు ఎత్తు నివేదికలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు.ఐరన్ సిరప్ ను వారానికి రెండు సార్లు ఒక ఎంఎల్ చొప్పున తప్పనిసరిగా వేయించాలన్నారు.సామ్,మామ్ పిల్లలను గుర్తిస్తే ఎన్ఆర్సి లో చేర్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.వేసవి రీత్యా పిల్లలు డీహైడ్రేషన్ కు గురికాకుండా సిబ్బంది,తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని,ఎప్పటికపుడు నీరు త్రాగించాలని సూచించారు. ఓఆర్ఎస్ లభ్యతపై పరిశీలించారు.వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పిల్లల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి.సింహాచలం,ఎంఎల్.హెచ్.పి సంధ్య,అంగన్వాడీ సిబ్బంది సుజాత తదితరులు ఉన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ లో ముగిసిన క్రషింగ్...



చోడవరం, : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ లో 2025 సీజన్ కు సంబంధించి చెరుకు క్రషింగ్ జనవరి 21 న ప్రారంభించడం జరిగిందని ఏప్రిల్ 11 న శుక్రవారం ఉదయం 8 గంటలకు గానుగట ముగిసిందిదని ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి, సన్యాసినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం తన చాంబర్లో స్థానిక విలేకర్లు తో మాట్లాడుతూ ఈ ఏడాది క్రాసింగ్ ఒక లక్ష 80 వేల 758 టన్నులు క్రసింగ్ ఉత్పత్తి చేశామని క్రసింగ్ పని దినాలు 80 రోజులు కొనసాగించామని పంచదార దిగబడి 52,860 బస్తాలు ఉత్పత్తి చేయగలమని వెల్లడించారు. అయితే ఈ ఏడాది క్రసింగ్ సెక్షన్ లో విభాగాలలో అనేక సాంకేతిక లోపాలతో ఒడిదుడుకులతో అధిగమించి రైతుకు చెరుకును పూర్తిస్థాయిలో క్రసింగ్ చేయగలిగామని తెలిపారు. టర్బన్ ఎలక్ట్రికల్ సమస్యలు బేగాస్ కొరత, బాయిలర్ సమస్యల అవాంతరాలను అధిగమించిక్రసింగ్ కొనసాగించామని రైతులకు ఈ సీజన్ కి సంబంధించిన జనవరి 1 నుంచి ఏప్రిల్ 4 వరకు 15 రోజులు పేమెంట్లు ఐదు కోట్ల 85 లక్షల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేస్తామన్నారు. ఏడాది కో జనరేషన్ ద్వారా ఏపీ ట్రాన్స్కో కు కేవలం 58 వేల 100 యూనిట్లు సరఫరా చేయగలిగామన్నారు చక్కెర కర్మకారంలో గత ఏడాది మలాసిస్ నిలవల 749 టన్నులు నిల్వ ఉందన్నారు. ఈ ఏడాది కొత్తగా ఐదు టన్నులు సుమారు నిల్వ చేసామన్నారు. పంచదార ఇంకా ప్రాసెస్ లో ఉందని మరో 500 నుంచి 1000 బ్యాగులు ఉత్పత్తి చేస్తామన్నారు. ఈ ఏడాది క్రాసింగ్ సహకరించిన ప్రజా ప్రతినిధులకు, రైతులకు, కార్మికులకు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి సన్యాసినాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## సాలూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి: కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్



సాలూరు మన్యం జిల్లా.. సాలూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి వైద్య అధికారులకు, సిబ్బందకి పలు సూచనలు, మార్గ దర్శకాలను జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అనంతరం జీడీ పిక్కల కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించి వీడివీకే సభ్యులకు పలు సూచనలు చేసిన కలెక్టర్.

## వార్షిక అప్పులు మరియు జీవనోపదులు ప్రణాళికలు: రాష్ట్ర సర్ఫ్ అదనపు సీఈవో కే శ్రీరాములు నాయుడు



పాచిపెంట మన్యం జిల్లా..ఈ రోజు పాచిపెంట మండలం అమ్మవలస గ్రామంలో రాష్ట్ర సర్ఫ్ అదనపు సీఈవో కె. శ్రీరాములు నాయుడు, మన్యం జిల్లా డీఆర్డీఏ పిడి సుధారాణి శనివారం పర్యటించారు. :వార్షిక అప్పులు మరియు జీవనోపదులు ప్రణాళికలు: పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించి రాష్ట్రంలో 1.50 వేలు మంది ఎన్యూమీటర్ లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారనీ అదనపు సీఈవో తెలిపారు. ఈ సర్వే జరుగుతున్న తీరును రాష్ట్ర సర్ఫ్ అదనపు సీఈవో కె.శ్రీరాములు నాయుడు గంగమ్మ గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు ఒక గ్రూపు గా ఏర్పడి ఆదాయం వచ్చే ఆక్టివిటీ నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చెయ్యాలని తెలిపారు. ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ 0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికులు సిద్ధం చేస్తున్నామని, ఎక్కువ మంది సభ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుండి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని కోరారు. గతంలో తీసుకొన్న అప్పులు ఏ జీవనోపాధి కోసం వినియోగించారని సభ్యులను ప్రశ్నించగా, అదే గ్రామానికి చెందిన లక్ష్మీ గణపతి సంఘానికి చెందిన రౌతు లక్ష్మీ గతంలో తీసుకొన్న బ్యాంక్ లింకేజ్ రుణం రూ. 70 వేలు తీసుకున్నామని రోజుకు 10 లీటర్లు పాలు అమ్మగా, నెలకు రూ 12 వేలు ఆదాయం వస్తుందని అదనపు తెలియజేశారు. అలగే అదనపు సీఈవో సర్వే చేస్తున్న ఎన్యూమునీటర్ జట్ల పార్వతి మాట్లాడి సబ్యులకు సర్వే ఏ విధంగా చేస్తున్నావని, ఒక సభ్యురాలు ఆదాయం ఏవిందా లెక్కిస్తున్నారని ప్రశ్నించగా, ప్రస్తుతం వస్తున్నా ఆదాయంలో ఖర్చులు పోనీ వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా లెక్కిస్తున్నామని తెలుపగా, అదనపు సీఈవో సంతృప్తి చెందారు. అలాగే మహిళా సంఘాలు సభ్యులు తప్పనిసరిగా ప్రతి నెల సమావేశాల పెట్టుకోవాలని, ఈ ఏడాది నుండి ప్రతి సంఘం ఒక సమావేశం స్థలం నిర్ణయించుకొని, జియో ఫినిషింగ్ చెయ్యాలని, ఇకనుండి ప్రతి సంఘం ఆ స్థలానికి వెళ్ళి సమావేశం పెట్టుకుంటేనే సమావేశం పెట్టినట్లు అవుతుందని తెలియజేశారు. పాడేరు, విశాఖపట్నం జిల్లాలో పర్యటించానాని, అమ్మలసలో ఎన్యూమీటర్ లకు ఈ సర్వే పై పూర్తి అవగాహన ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ సుధారాణి, ఇన్ చార్జి ఏసి శివున్నాయుడు, సి సి లు పి. రామకృష్ణ రావు, కె. భాస్కరరావు పాల్గొన్నారు.


## ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర్ణత

అమరావతి, : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. రెండో సంవత్సరం 83శాతం, మొదటి సంవత్సరం 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలను మంత్రి లోకేశ్ శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. గత పదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే నమోదైంది. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. రెండు సంవత్సరాల్లోనూ బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధించి సత్తా చాటుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో 80శాతం మంది బాలురు, బాలికలు 84శాతం, ప్రథమ సంవత్సరంలో బాలురు 66శాతం, బాలికలు 75శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గ్రూపుల వారీగానూ ఈసారి ఉత్తమ ఫలితాలే వచ్చాయి. జిల్లాల వారీగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. గుంటూరు (91¸), ఎన్టీఆర్ (89%) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా తొలి మూడుస్థానాల్లో వరుసగా కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలే ఉండటం విశేషం. ఇక సెకండ్ ఇయర్‌లో 73శాతంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, ఫస్ట్ ఇయర్‌లో 54 శాతంతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానాల్లో నిలిచాయి. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 62శాతం, సెకండ్ ఇయర్‌లో అత్యధికంగా 77శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా అన్ని యాజమాన్యాల కాలేజీల్లోనూ గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది.

### విద్యార్థులకు సీఎం అభినందనలు

ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఉత్తీర్ణతలో అద్భుతమైన మెరుగుదల కనిపించడం ఆనందంగా ఉందన్నారు. తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, కేర్‌టేకర్ సిస్టమ్ వంటి గేమ్ ఛేంజింగ్ సంస్కరణలను విద్యారంగంలో తీసుకురావడం వల్లే విద్యార్థులు అద్భుతాలు ఫలితాలు సాధించారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది.

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

## యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హెూలీ ధమాకా ఆఫర్ ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ




ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హెూలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.

**హెూలీ ధమాకా ఆఫర్..**

బీఎస్ఎన్ఎల్ హెూలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది. బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి. బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్స్, నెట్‌వర్క్ విస్తరణ ప్రస్తుత కస్టమర్లకు ప్రయోజనకరంగా ఉండడంతో పోటీ యుగంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు పెద్ద ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు తక్కువ ధరకే.. అధిక నాణ్యత గల టెలికాం సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

# సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

**ఫిబ్రవరిలో 26వేల కోట్లకే పరిమితం..**




ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి. కాగా, థీమ్యాటిక్ ఫండ్స్‌లోకి రూ.5,711 కోట్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.5,104 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీలు కాకుండా గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లోకి ఫిబ్రవరిలో రూ.1,980 కోట్ల పెట్టుబడులు రాగా, జనవరిలో ఇవి రూ.3,751 కోట్లుగా ఉండటం గమనార్హం. డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి మాత్రం ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు తరలిపోయాయి.

# కోరమాండల్ చేతికి ఎన్‌ఏసీఎల్

ప్రముఖ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్.. హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను హస్తగతం చేసుకోబోతున్నది. రూ.820 కోట్లతో 53 శాతం వాటాను కొనుగోలు చేసిన సంస్థ..మరో 26 శాతం అదనపు వాటాను ఒపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. 53.13 శాతం వాటాకు సమానమైన 10,68,96,146 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించి కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కే లక్ష్మి రాజు(ప్రమోటర్), బ్రైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ ప్రైవేట్ లిమిటెడ్‌లు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కొనుగోలు ఒప్పందం వచ్చే కొన్ని నెలల్లో ముగియనున్నదని కోరమాండల్ వర్గాలు వెల్లడించాయి.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

**మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా**
**3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం**
**రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం**




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

**2027కల్లా 10 శాతం..**

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హెూల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హెూల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

**మరికొన్నింటిలో..**

వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

**నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు**

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.

# అమెరికాతో అంటకాగొద్దు



**కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశానికి నష్టమే**
**ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ తలొగ్గడం దురదృష్టకరం**
**అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాలను గుర్తించాలి**
**ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అమెరికా భయం పట్టుకుంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు దిగుతుండటమే ఇందుకు కారణం. ఇరుగుపొరుగు దేశాలకు ఇప్పటికే సుంకాల సెగను తగిలించిన ట్రంప్.. వచ్చే నెల నుంచి భారత్‌కూ అది తప్పదని ప్రకటించేశారు. ఇక మన పొరుగు దేశం చైనాతో అమెరికా ఎప్పుడూ కాలు దువ్వుతూనే ఉంటుంది. ఇందుకు అనేక సమీకరణాలున్నాయి. ఈ విషయంలో ట్రంప్ రెండాకులు ఎక్కువే చదువుకున్నారు. అందుకే తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడైనా లేక మలిసారి అధ్యక్షుడిగా ఎన్నికై వచ్చినా చైనాపై గుడ్లురిమే చూస్తున్నారు. కానీ ఇక్కడ నొక్కిమరీ చెప్పుకోవాల్సిందేమిటంటే.. అమెరికా, ముఖ్యంగా ట్రంప్ నాకు ప్రాణమిత్రుడంటూ ప్రధాని నరేంద్ర మోదీ తిరుగుతున్నా.. భారత్‌పై సుంకాల సమరానికి తెర లేవడమే. ఇదే అంశంపై ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**ఇదీ సంగతి..**

అన్ని దేశాలను చూసినట్టుగానే ట్రంప్ భారత్‌నూ చూస్తున్నారు. కానీ ఇది అర్థం కాని మన పాలకులు ట్రంప్ సేవలో తరించిపోతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతూ వంగివంగి దండాలు పెట్టడమే కాదు.. సాష్టాంగపడిపోతుండటం నిజంగా దురదృష్టకరం. అమెరికా-భారత్ రాజకీయాల్లో భావసారుప్యత కలిగిన రిపబ్లికన్ పార్టీ, బీజేపీలకు పెద్దలుగా ఉన్న ట్రంప్, మోదీలు.. అంతర్జాతీయ వేదికలపై చెట్టాపట్టాలేసుకుని తిరిగినా భారత్‌ను ఓ అవసరంగా అగ్రరాజ్యం చూస్తున్నదే తప్ప మరొకటి కాదు. ప్రధానంగా అన్నింటా తమ ఆధిపత్యానికి అడ్డుగా వస్తున్న చైనాను దెబ్బతీయాలంటే ప్రత్యామ్నాయం భారతేనని అమెరికాకు బాగా తెలుసు. అయితే చైనాతో మనకున్న (బీజేపీ భావజాలం) విభేదాల దృష్ట్యా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తుండటమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పు అని చెప్పక తప్పదు. చైనాపై అమెరికాకున్న కసి తీరితే.. అప్పుడు భారతే టార్గెట్ అన్నది మరువద్దు. నిజానికి ట్రంప్ తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారుగానీ భారత్‌కు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా చేస్తున్న మేలేమీ లేదు. మొదట్నుంచీ ట్రంప్ వైఖరి 'మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు' అన్నట్టుగానే ఉంటున్నది. తాను చెప్పదల్చుకున్నది ట్రంప్ సూటిగా చెప్తున్నా.. చైనాపై అమెరికా సుంకాలు పెంచితే ఏర్పడే వాణిజ్య యుద్ధం మనకు కలిసొస్తుందేమోనన్న భ్రమలో భారత్ ఉండటం చాలా విచారకరమే. ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ ఫార్మా రంగానికి ఎదురుదెబ్బే. ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అయినప్పటికీ మా దేశంలోకి వచ్చే ఫార్మా దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ చెప్పడం.. దానికి బెంబేలెత్తిపోయి అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై సుంకాలను తగ్గించడం, మరికొన్నింటినీ పరిశీలిస్తుండటం మోదీ సర్కారు అపరిపక్వతకు నిదర్శనం. పైగా ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి అవసరం లేకున్నా, నష్టమని తెలిసినా.. అమెరికా నుంచి రక్షణ, చమురు దిగుమతుల్ని చేసుకోవాలనుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకే ముప్పు. రష్యా, అరబ్ దేశాలతో పోల్చితే అమెరికాలోని శిలాజ ఇంధనం ఖరీదెక్కువ. అయితే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అమెరికా-భారత్ భావిస్తున్న నేపథ్యంలో మనపై ఈ భారం తప్పేట్టు లేదు. మన దగ్గర్నుంచి ఏం కొంటామన్నది చెప్పని ట్రంప్ సర్కారు.. మా దగ్గర్నుంచి మాత్రం ఇంత కొనాలని భారత్‌ను ఆదేశిస్తుండటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిలువుటద్దమే.

**అన్నింటా వైఫల్యం**

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు, పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, కరోనాను ఎదుర్కోవడం, ద్రవ్యోల్బణం అదుపు, నిరుద్యోగం ఇలా చెప్పుకుంటూపోతే గడిచిన దాదాపు పదకొండేండ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నింటా విఫలమైందనే చెప్పవచ్చు. చివరకు 'మేక్ ఇన్ ఇండియా' అంటూ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రకటించిన పీఎల్ఐ స్కీమ్ కూడా దాదాపు ఉత్తదే అని తేలిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్‌లను పెంచితే భారత్‌లో తయారై అమెరికాకు ఎగుమతి అవుతున్నవన్నీ ఒక్కసారిగా పిరమైపోతాయి. ముఖ్యంగా దేశంలో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్లకు అమెరికాలో ధరలు పెరిగి గిరాకీ తగ్గిపోతుంది. ఇదే జరిగితే ఇక్కడున్న యాపిల్ (ఐఫోన్) తదితర సంస్థలన్నీ వెనక్కిపోవడం ఖాయమే. అల్యూమినియం, ఉక్కు మరికొన్నింటిపైనా సుంకాల భారం తప్పడం లేదు. కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే ట్రంప్ టారిఫ్‌లతో భారత్‌కే ఎక్కువ నష్టం. అమెరికా నిర్ణయాలకు చైనా గట్టిగా స్పందిస్తుండటంతో దానికొచ్చే నష్టమేమీ లేదు. ఎటొచ్చి అటు అమెరికాకు, ఇటు చైనాకు దగ్గర కాలేక రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలేది భారతే. ఈ ట్రేడ్ వార్‌తో చైనా నుంచి పరిశ్రమలు భారత్‌కు వచ్చినా.. అవే సుంకాలు ఇక్కడా ఉన్నందున కార్పొరేట్లు ఆఖరుకు అమెరికాకే వెళ్లిపోయే వీలున్నది. అయితే వాణిజ్యం విషయంలో కలిసి నడుద్దామంటూ ముందుకొచ్చిన చైనాతో భారత్ జట్టు కడితే లాభదాయకమనే చెప్పవచ్చు. సుంకాల సెగను తప్పించేందుకు ఆగమేఘాలపై అమెరికాకు వెళ్లిన మన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఒనగూరిందేమీ లేదు మరి. మొత్తానికి ట్రంప్ దృతరాష్ట్ర కౌగిలి నుంచి మోదీ బయటపడితేనే భారత్‌కు భవిష్యత్తు. దేశ ప్రయోజనాలను ఫణంగా పట్టైనా, పార్టీ ప్రయోజనాలను చూసుకుంటే మాత్రం అంతకన్నా ఘోర తప్పిదం మరొకటి ఉండదు.

**జీటీఆర్ఐదీ ఇదే మాట..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కారు అనవసరంగా భయపడిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడుతున్నది. ట్రంప్ టారిఫ్‌లకు బెంబేలెత్తిపోయి చర్చలు జరుపాల్సిన పనిలేదని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ అంటున్నారు. చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందిస్తున్నట్టుగానే ట్రంప్ సుంకాల విషయంలో భారత్ వైఖరి ఉండాలని సూచించారు. అమెరికా మోటర్‌సైకిళ్లు తదితరాలపై సుంకాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జీటీఆర్ఐ వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అమెరికా ప్రయోజనాలు ఎక్కువగా ఉండేలా ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లకు భారత ప్రభుత్వం తలొగ్గితే నష్టమేనంటున్న ఆయన.. తప్పుడు గణాంకాలు, సమాచారంతో ట్రంప్ సర్కారు లేనిపోని విమర్శలకు దిగుతున్నదని మండిపడ్డారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమెరికా డిమాండ్లను ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుండటం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్నది.

# ఇండస్‌ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా




**డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం**

**ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు. మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్ఎస్ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది. ఆ నివేదిక వస్తేగానీ అకౌంటింగ్‌లో కచ్చితమైన వ్యత్యాసం వెలుగుచూడదు.

**అసలేం జరిగింది..**

గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. దీనివల్ల రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసం వచ్చింది. దీన్ని చక్కదిద్దేంత మూలధనం ఉందని చెప్పినా ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు తెగబడ్డారు. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న ఆందోళనలు మదుపరుల్లో నెలకొన్నాయి. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది. దీంతో సోమవారం బ్యాంక్ షేర్ 4 శాతం వరకు నష్టపోయింది. ఈ క్రమంలో మంగళవారం ఏడాది కనిష్ఠానికి క్షీణించింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com